గాంధీమహాత్ముడు {మొదటి భాగము}

దేశోద్ధారక గ్రంథమాల ప్రచురణము ౯

వెల ఆరు అణాలు

3G
33NA

287
6

గ్రంథకర్త: "విష్ణు చక్రం"

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

8187
ЗG
33NA
Vishnu Chakra
Gandhi mahatma

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

3G
33NA

— 8187

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

❁ ❁ ❁ ❁ ❁

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

8187
3G
33NA
Vishnu Chakra
Gandhi mahatma

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

(మొదటిభాగము)

C. 267.

"అరవంబో మహరాష్ట్రిమో దురకమో ఆంగ్లంబొ, బంగాళమో
దాకో మరిదేనికో చదువుకో సాధించుకోగాని సో
దరుణా ! ఆంధ్రుడనంచు చెప్పికొనుచుక్ ధర్మంబు పాటింపవే
కరువక్ పాడియె మాతృభాష? యది సంభాషింపగా రాదొకో"

శ్రీ. భాగవతుల నరసింహ మూర్తిగారు.
(భారతినుండి)

స్థాపితము-౧౮౭౦. శా. శ.

కర్త:—

"విష్ణు చక్రం"

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

విషయసూచిక.

3G
33 NA

(మొదటి భాగము)

మొదటి ప్రకరణము. ౧—౧౧

గాంధీమహాత్ముడవతార పురుషుడు.

రెండవ ప్రకరణము. ౧౨—౧౩

ద్వాపరయుగ పరిస్థితులు.

మూడవ ప్రకరణము. ౧౪—౧౫

నేటిదేశ పరిస్థితులు.

నాల్గవ ప్రకరణము. ౧౬—౨౦

రాజకీయ వాతావరణము.

అయిదవ ప్రకరణము. ౨౧—౨౨

ఆత్మశక్తి వివరణము.

ఆరవ ప్రకరణము. ౨౩—౩౭

సత్యాగ్రహము.

సత్యాగ్రహిలక్షణములు.

ఏడవ ప్రకరణము. ౩౮—౪౬

నేటి ఆర్థిక పరిస్థితులు.

కర్మాగారములు-వాటివలన కలుగు నష్టములు.

ఎనిమిదవ ప్రకరణము. ౪౭—౫౫

చేతి పరిశ్రమలు-పునరుద్దరణ.

ఖద్దరు.

రాట్నము.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 8187

CC-0. Jangamwadi Math Collection. Varanasi. An eGangotri Initiative

దేశోద్ధారక గ్రంథమాల

ఆశయములు

ఈ గ్రంథమాల కీర్తిశేషులైన విశ్వదాత, దేశోద్ధారక, కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావుగారి స్మారక చిహ్నముగ స్థాపితమైనది.

ఆంధ్రముతప్ప వేరుభాష లెరుగని ఆంధ్రసోదరులలో ప్రపంచ జ్ఞానము కలిగించుటకును, ఆంధ్రసోదరులకు మాతృభాషలో అవసర గ్రంథములను అందుబాటులోనుంచి మాతృభాషాభిమానము కలిగించుటకును సేవచేయుటయే ఈ గ్రంథమాల ముఖ్య ఆశయము. ఈ గ్రంథమాలద్వారా ప్రాచీన, ఆధునిక, వాఙ్మయ, రాజకీయ, వైజ్ఞానిక, సాంఘిక విషయములకు సంబంధించిన గ్రంథములు సంవత్సరమునకు నాలుగు (మొత్తముపై ౪౦౦ ల పుటలకు తక్కువ కాకుండ) ప్రచురింపబడుచుండును.

అనుబంధ ప్రచురణములుగా రైతు, వర్తక సోదరులకు సంబంధించినవి ఆంధ్రీకరించి ప్రచురింపబడును.

నియమములు

ఈ గ్రంథమాలద్వారా ప్రచురింపబడు గ్రంథములను కొనుటకు లిఖితపూర్వకముగా నొప్పుకొనువారు గ్రంథమాల సభ్యులుగా ఎంచబడుదురు. అట్టి సభ్యులు ప్రథమమున నాలుగు అణాలు ప్రవేశరుసుముక్రిందను, రూపాయ ఎనిమిదణాలు వార్షికమూల్యము క్రిందను యివ్వవలయును.

సంవత్సర మధ్యకాలములో ఎప్పుడు సభ్యులుగా చేరినను వారు సంవత్సరారంభమునుండి సభ్యులుగా నున్నటులే ఎంచబడుదురు. తిరిగి (తెలుగు) సంవత్సరారంభమున మొదటి ప్రచురణము వార్షిక మూల్యములో వి. పి. చేయబడును. అట్టి వి. పి. తిరుగకొట్టబడినచో వారి సభ్యత్వము వి. పి. వ్యయముక్రింద చెల్లుబెట్టుకొనబడును గాన వారు సభ్యత్వమును కోలుపోయినవారగుదురు. తిరిగి సభ్యత్వమును గోరినయెడల లోగాఅయిన తపాలావ్యయము చెల్లించవలసియుండును.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

అనుబంధ ప్రచురణములు సభ్యులు కొనవలయునను నిర్బంధము లేదు. ఎల్లరకు ఒకేధరకు విక్రయింపబడును.

వట్టికోట ఆళ్వారుస్వామి,
స్థాపకుడు, ప్రకాశకుడు
దేశోద్ధారక గ్రంథమాల,
సికిందాబాదు.

దేశోద్ధారక గ్రంథమాల.

సభ్యుల ప్రవేశ పత్రము

ప్రకాశకులు గారికి

నేను మీ గ్రంథమాల నియమములను, ఆశయములను తెలిసికొనినాను. నేను సభ్యునిగా చేరుటకు అంగీకరించుచు, ప్రవేశ రుసుముక్రింద నాలుగు అణాలు, వార్షికమూల్యముక్రింద రూపాయ ఎనిమిదణాలు * తపాలాద్వారా పంపించుచున్నాను, వి. పి. ద్వారా రాబట్టుకొనుటకు కోరుచున్నాను.

సంతకము

పేరు

నివాసగ్రామము.

తపాలా కార్యాలయము.

తాలూకా.

జిల్లా.

రసీదు సంఖ్య. తేది.

---

* తా సువిధాన మవలంబించెదరో దానినిమాత్రముంచి రెండవది కొట్టివేయవలెను.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ప్రకాశకుని మనవి.

గ్రంథమాల వయస్సు మూడు సంవత్సరములు. అనగా స్వశక్తితో నడచుటకు నేర్చుకొనుచున్నది. నేటివరకును నిజాంరాష్ట్రాంధ్రులొసగిన ఆహారపానీయములచే ఇట్టి స్థితికి రాగలిగినది. ఈకొద్దికాలములో నిజాం రాష్ట్రాంధ్రులవలన పొందిన ఆదరాభిమానము—మాఅనుభవములో—అను కొనిన దానికంటె ఎక్కువయే లభించినదని తెలుపుటకు గర్వించుచు, ఇట్టి సంస్థలకు యింకను—మీదు మిక్కిలి నేటి సంగ్రామవాతావరణకాలములో అధికమైన ప్రోత్సాహ మవసరమని మనవి చేయుచున్నాము. కేవలము జాతీయ పునాదులపై నిర్వహింపబడుచున్న ఈసంస్థను—ప్రజలు, ప్రభుత్వము—ఎల్లరు అభిమానించవలసినదిగా ప్రార్థించుచున్నాము.

నాకోరికను మన్నించిన గ్రంథకర్తగారికిని, అమూల్యమైన "తొలి పలుకు" వ్రాసి దయచేసిన శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికిని మాకృతజ్ఞతాపూర్వక వందనములు.

ప్రభోదపూర్వకముగానున్న రెండుపద్యములు శ్రీ భాగవతులు నృసింహమూర్తిగారిచే రచింపబడినవి భారతినుండి గ్రహించితిమి. వారికిని మావందనములు.

ఇకమీదట ప్రతిప్రచురణముపై ఒక ప్రభోదపూర్వకమైన (జాతీయతాభావములుకలవి) పద్యము ప్రకటింప నిశ్చయించినాము. ఆంధ్రమహాశయులు తేటతెలుగులో పద్యములు పంపించినచో స్వీకరింతుము.

మాప్రతి ప్రచురణములో సోదర గ్రంథమాలల ప్రచురణములు విమర్శించుటకు నిశ్చయించినాము. కాబట్టి ఆయాగ్రంథమాలల వ్యవస్థాపకులు ప్రతి ప్రచురణముయొక్క ఒకప్రతిని పంపించుటకు ప్రార్థించుచున్నాము.

విధేయుడు

వట్టికోట ఆళ్వారుస్వామి.

ప్రకాశకుడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

గ్రంథకర్తమనవి.

ఈ చిన్ని పొత్తముద్వారా శ్రీ గాంధీమహాత్ముని జీవితకథ నెఱింగింప బ్రయత్నమొనర్పలేదు. స్వయముగా మహాత్ముడే తన జీవితకథను వెల్లడిబఱచినాడు; దానిని మన శ్రీ వేలూరి శివరామశాస్త్రిగా రనువదించి ఆంధ్రలోకమునకు సమర్పించినారు. "ఆత్మకథ"ను మించిన మరే యితర గ్రంథముగాని మహాత్ముని జీవిత వృత్తాంతమును యదార్థస్థితిలో విపులముగా వర్ణింపజాలదు. ఈపుస్తకమును వ్రాయుటయందు నా యాశయము మహాత్ముని సిద్ధాంతముల నెంతవఱకేవిధమున గ్రహించితినో పాఠకలోకమునకు తెలియజేయుటయే. నా గ్రహణశక్తి స్వల్పము గనుక పూర్తిగా మహాత్మునివంటి యవతారపురుషుని సిద్ధాంతరహస్యములను అవగాహన మొనర్చుకొనలేక బోవచ్చును. అంతేకాని ఇందులో రాజకీయ విషయవిమర్శన గావింపలేదు, ఇష్టము లేదు.

పాఠకులీ గ్రంథమునందు వివరింపబడిన సంగతులను గ్రహించిన నంతేచాలును. నా యాశయము నదియేగాన, నేపడినశ్రమ వృథాకాదు. వార్ధావిధానమునుగురించి వ్రాయునెడ, శ్రీ తత్వానందస్వామివారు రచించిన "వార్ధావిధానము" అను గ్రంథమునుండి కొంతవరకు సాయముగొనియుంటిని. వారికి నేనెంతయో కృతజ్ఞుడను.

ఈపుస్తకమును నామిత్రులును, దేశోద్ధారక గ్రంథమాల స్థాపకులునగు శ్రీమాన్ వట్టికోట ఆళ్వారుస్వామి:గారు అచ్చొత్తించి పాఠకలోకమున కందజేసిరి. వారికి నాకృతజ్ఞతను సూచించుచున్నాను.

—రచయిత.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

సత్యాహింసా మహాత్మ్యమును

ఆచరణ పూర్వకముగా

నిరూపించిన

దివ్యశక్తికి

సమర్పితము

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

తొలి పలుకు

మహాత్ముని జీవితచరిత్రను వ్రాయబూనుట సముద్రమును లంఘించుట వంటిది. ఆద్యంతములు లేని కార్యము హిమవత్పర్వతాగ్రమునను్న సంగదేవిని చేరుటవంటిది. జయాపజయములు లేనియత్నము. ఈచరిత్రయొక్క పూర్వ భాగము ౧౯౧౯ వరకు ఆయనయే ప్రచురించినారు. ఉత్తరా కాండ పూర్వభాగపు సిద్ధాంతముల యాచరణయే. అప్పుడు ఇప్పుడు సిద్ధాంతములొక్కటే, అన్వయము బాహుళ్యము. ఒక్కచోట, ఒక్కజాతికి, ఒక్క సమయమందు నొక్క సమస్యను తేల్చుటగాదు దృష్టిలోనున్నది. సర్వతోన్ముఖమైన జాతీయమహాపాద్యమమును, సర్వేసర్వత్ర వ్యాపకము చేసి, సర్వత్ర ఘనీభవించిన, దాస్యమును నిర్మూలముచేయుటకీ సత్యాగ్రహయోగము పూనుకున్నది. కావున మహాత్ముని జీవితము వ్రాయటమనిన, ౩౦ సంవత్సరముల భారతదేశ చరిత్ర వ్రాయుటయనియే అర్థము.

భారతభూమి దాస్యమునందున్నదికదా. దేశముకాక ఒక్కవ్యక్తియే బానిసగ నున్నాడనుకొనుడు. బానిసగనున్న కాలములో అతని అన్నం, బట్ట, వసతి, జీవితవిధానము, పనిచేయవలసిన కాలము, విశ్రాంతి, పనియొక్క స్వభావము, ఉద్దేశము ఒకవిధముగనుండును. స్వేచ్ఛనొందిన తరువాత ఇవన్నియుమారుట సహజము. ఎంతపోషణచేసినా, బానిసయొక్క అభివృద్ధి యజమానుని స్వార్థమునకు భిన్న

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ముగనుండజాలదు. స్వేచ్ఛలభించినపిమ్మట — ఇతని యుద్దే శము, లక్ష్యము — కర్తవ్యము అన్నియుమారును.

భారతదేశము స్వతంత్రము పొందినదనుకొనుడు. యువకుల విద్యావిధానము లండను విశ్వవిద్యాలయాను కరణముగనుండునా? లేక నూతన జాతీయజీవనసాధనముగ నుండునా? పరీక్షలందు ఉత్తీర్ణులైనవారు, పాశ్చాత్యవిజ్ఞాన ప్రచారము బూనుదురా? స్వజాతీయ గౌరవమును, సభ్యతను, విజ్ఞానమును పెంపొందింప యత్నింపవలెనా?

జాతిమతభేదములను బట్టి వోట్లు తిరుగుమాతల పెట్టె లోని అరలయందలి వస్తువులవలె వేరువేరుగా నుండునా, లేక ఉప్పు, కారం, మెంతులు, జీలకర్ర, మినపప్పు, ఆవాలు ఇంగువ, అన్ని కలిసిన కూరవలెనుండునా? లాంకషైరునుండి బట్ట తెప్పించుకొని కట్టుకొందుమా? లేక దొడ్లో పత్తిని చావిడిలో, వడికి ఆనూలుతో వాకిట్లో మగ్గంమీద నేసి, నేయించుకొని ధరించెదమా?

ఇట్లు ఆర్థిక, నైతిక, సామాజిక సమస్యలన్నియు పునః విచారింపబడి, పరిష్కరింప బడవలసియుండునని మహాత్ముడు దివ్యదృష్టితో కనిపెట్టి ఖద్దరు, గ్రామపునరుద్ధారణ అను పునాదిమీద జాతీయసౌధ నిర్మాణమును సంకల్పించి, అందలి వాస్తవ్యులు పరస్పర సౌభ్రాతృత్వమును గమనించువారై, సంఘముపైని కళంకమును, భగవంతునియెడల పాపమును అగు అస్పృశ్యతను నివారించవలెననియు, మనుష్యుల పశు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ప్రాయులుగజేయు మద్యపాననిషేధము నొనరించవలెననియు నూహించియుండెను. ఇట్లు ఆర్థిక సంస్కారము ౧౯౨౦-౨౨ వరకును గాపించి శాసనసభాభిమానులగు కాంగ్రెసు భక్తులను నిర్మాణకార్యక్రమ రచయులగు భక్తశ్రేణినుండి విడదీసి, ౧౯౩౦ వరకు కార్యక్రమమున నిమగ్నులై, ౧౯౩౧ లో హరిజనోద్ధరణకు తన ప్రాణములనైన గోల్పోదునని రెండవ గుండ్రబల్ల సమావేశములోనే కాక, (రెండవభాగములో పుట ౭ లో చూడుడు) బొంబాయికి తిరిగివచ్చిన తరువాత ఆజాద్ మైదానంలో ౨౫ వ డిసెంబరునాడు ఆఘోరశపథ మును తిరిగిచేసి, ౧౯౩౨ మార్చిలో దానిని సర్ సామ్యూల్ హోరుకు తెలియబరచి, ౧౯౩౨ సెప్టెంబరు ౨౦ వ తేదీని ఇందుకొరకు ప్రాయోపవాసము బూనెను. ఇంక నైతిక సంస్కారము నిలిచియుండెను. ఈకార్యమును మంత్రివర్గముల ముఖతః జరుపుచుండెను. ఇప్పటికి ప్రాతిపదిక కార్యములు ముగిసినవి. ఇంక పై అంతస్థు (బాలాఖానా)ను కట్టవలసియున్నది. ఇందుకు తిరిగి సాధనసామగ్రి చేకూర్పబడుచున్నది......

....

ఇట్టితరి ఈగ్రంథము వెలువడనైయుండుట శుభసూచకము. అహింసాతత్త్వపు ఆచరణయొక్క పూర్వస్వభావము, గతి, మోక్షము, ఈ కడపటి యత్నమునందు మూర్తీభవించి, మనకళ్లయెదుట తాండవమాడుచున్నవి. ఆ ప్రక్కన హింస, పశుబలము పరస్పర హత్య, విధ్వంసక విధానము రక్త సముద్రములమధ్య, నరపిశాచము లనువారిముఖమున లోకములనెల్ల భీతావహపరచుచుండ, ఈ ప్రక్కన భారతీయులు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

చూపు శాంతి, ధర్మము, దమము, యమము, శౌచము, క్షమ మున్నగు గుణపుంజము గాంధిమతమునకు విదర్శనము లే గాక, దాని యంశములుగా విరాజిల్లుచున్నవి. యిట్టి క్లిష్ట స్థితియందు అహింసా సత్యముల హింస, అసత్యములకంటె ప్రపంచమునకెట్టి సుఖమును యివ్వగలదో ధృవపరుపవలె నని మహాత్ముని సంకల్పము. ఆలోచన ఆశయము అయి యుండ వీరికి జయముగలుగునా, కలియుగమునుండి కృత యుగ మార్గోన్ముఖులము అగుదుము అను సంతోషము మనలో జనించును. లేదా కలియుగపాదములు తక్కిన మూడునుగూడ సాంతముగ రావలసియున్నదని దుఃఖముచే పీడితులగుదము.

బందరు. భోగరాజు పట్టాభి సీతరామయ్య

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

త్వరలో వెలువడనున్న గ్రంథములు.

హైదారాబాదు విద్యావిధానము.

భారతదేశ రాజకీయములు.

సంస్థానముల భవిష్యత్తు.

ఆజాద్ సందేశము.

పాకిస్తాన్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

గాంధీమహాత్ముడు.

మొదటి ప్రకరణము.

గాంధీమహాత్ము డవతార పురుషుడు.

* "ప్రతిభావికా సమంతుడగు సమకాలికుడదృష్టవశమున మనకుకలిగి నందుకు, భావిపౌరులకు మార్గదర్శకుడుగా నుండకలిగినందుకు మనము భగవంతునికి కృతజ్ఞులముగా నుండవలెను."

అని తన అభిప్రాయ మొసగినాడు మహాత్ముని గుఱించి ఆల్బర్టు ఈన్‌స్టీన్ మహాశయుడు.

"పాశ్చాత్యులు విషయాసక్తులైన కర్మ వ్యామోహ పరతంత్రులై దుఃఖవేదన ననుభవించుచున్నారు. భారతీయులు విషాదయోగ పరవశులై మరణయాతన ననుభవించు చున్నారు. ఈ సంధిగ్ధావస్థయందు కర్మయోగతత్త్వమును, కర్మయోగ సాధనమును గీతావ్యాఖ్యాన రూపమున లోకమున కనుగ్రహించిన గాంధీమహాత్ము డవతారపురుషుడు."

అని కీ. శే. కాశీనాధుని నాగేశ్వరరావుగారు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారిచే సమకూర్పబడిన నిష్కామ యోగాను వాదమున కనుగ్రహించిన పరిచయవాక్యములందు

---

* "We are fortunate and should be grateful that fate has bestowed upon us a luminous contemporary—a beacon to the generations to come."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

సెలవిచ్చినారు. శ్రీ నాగేశ్వరరావుగారు, మహాత్ముడు "అవతారపురుషుడు" అని చాటుటయం దెంతేని సత్యము కలదు.

శ్రీకృష్ణభగవానుడే:—

"యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతిభారతీ
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానంసృజామ్యహం"॥

("అర్జునా ఎప్పుడెప్పు డధర్మము వృద్ధిజెందునో, దానిని బోకార్చుటకు జన్మించుచుందును")అని వక్కాణించినాడు.

ప్రతియుగమునందు విశ్వకల్యాణమునకు నిరోధము కలుగుచుండుననియు, దానిని దొలగించుటకు సృష్టికర్త అవతార మెత్తుచుండుననియు గ్రహించవలసియున్నది. శ్రీకృష్ణుడు కాని, ఆయనకు పూర్వాపరములం దవతరించిన మహాపురుషులుగాని, దుష్టుల నడంచి, శిష్టులను రక్షించుటకై జన్మించినారని మన మెఱుంగుదుము. దూరదృష్టి నాలోచించిన దుష్టశిక్షణ, శిష్టరక్షణములం దెంతయో విశిష్టార్థము స్ఫురించును. ధర్మాధర్మ సంఘర్షణయం దధర్మమునుబోగొట్టి, ధర్మస్థాపన మొనర్చుటయే ధర్మనిర్ణయుడగు పరమేశ్వరుని యభిమతమని స్పష్టమగుటలేదా? సృష్టిక్రమము, విశ్వకల్యాణము ధర్మస్థాపనమున నభివృద్ధిజెందును. అధర్మము వలన విఘాతమేర్పడును. సంకల్పమాత్రమున యావద్విశ్వమును సృజింపజాలిన పరమేశ్వరునియం దణకువ, విశ్వాసము, భక్తిశ్రద్ధలు కలిగి, మానవులు పరమార్థము నెఱింగి, పునరావృత్తిరహితమగు పరమపదమును జేర బాటుపడుచుండు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

నంతకాలము ధర్మమునకేవిఘాతమును కలుగదు. తద్విరుద్ధ ప్రవర్తనయే అధర్మమునకు దావొసగును. అధర్మవ్యాప్తివలన మానవులందు నాస్తికత, ఐహిక భోగాసక్తి కలిగి ఈశ్వరుని యందు భక్తిప్రపత్తులు సన్నగిల్లును. పరమాత్ముడేగాక ధర్మ ప్రధాను వర్తనులగు సజ్జనులుసైత మెప్పుడు ధర్మస్థాపన మొనర్చుటకు జీవితములను ధారపోయుచుందురు.

శ్రీ నాగేశ్వరరావుగారు గాంధీమహాత్ముడవతార పురుషుడని తేలికగా నొకమాటలో తమ యభిప్రాయమును వెలిబుచ్చక, అట్లని నిర్ణయించుటకు దగు దృష్టాంతమును సెలవిచ్చియుండిరి. "పాశ్చాత్యులు విషయాసక్తమైన కర్మ వ్యామోహ పరతంత్రులై దుఃఖవేదన ననుభవించుచున్నా" రనియు; "భారతీయులు విషాదయోగ పరవశులై మరణ యాతన ననుభవించుచున్నా"రనియు నభిప్రాయపడినారు. ఇది యదార్థమే. పాశ్చాత్యుల విషయప్రేరిత కర్మ వ్యామోహము, భారతీయుల విషాదయోగ పరవశత్వము మన మెఱుంగనిదికాదు. ఈ క్లిష్టపరిస్థితులందు జన్మించి, వాటిని జక్కబఱచుటకు యత్నించుచున్నంతమాత్రమున మహాత్ము డెట్లు అవతారపురుషుడు కాగలడనవచ్చును. శ్రీకృష్ణపర బ్రహ్మమూర్తి యేపరిస్థితులం దెట్టి మనోప్రవృత్తిగలవానికి బోధ గావించినాడు? విషాదవిభ్రమ మోహావేశపరుడగు పార్థునికి, ధర్మాధర్మ సంఘర్షణ జరుగుచున్న యవసరము నందు శాశ్వత ధర్మతత్త్వమును జాటినాడు. పాండవ కౌర వేయుల యుద్ధము ధర్మాధర్మ సంఘర్షణయని ప్రతివానికి దెలిసినవిషయమే. ఇక నర్జునుని మనోతత్త్వమననో?

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

సంజయుడు ధృతరాష్ట్రునితో జెప్పినట్లు:—

" ఏవముక్త్వాఽర్జునస్సంఖ్యే రథోపస్థఉపావిశత్
విస్వజ్యసశరంచాపం శోకసంవిగ్నమానసః"

("ఇట్లు వచించి యుద్ధమందు దుఃఖముచే వ్యగ్రచిత్తుడయిన యర్జునుడు ధనుర్బాణముల జారవిడిచి, రథముయొక్క వెనుకతట్టున గూర్చొనెను.")

శ్రీకృష్ణభగవానుడు పరంతపుని హెచ్చరించినట్లు:—

" కుతస్త్వాకశ్మలమిదం విషయేసముపస్థితమ్
అనార్యజుష్టమస్వర్గ్య మపకీర్తికరమర్జున!"

("ఓ యర్జునా! శ్రేష్ఠుల కీయోగ్యమును, స్వర్గమునుండి విముఖముగ నుంచునట్టియు, వెండియు నపకీర్తి దెచ్చునట్టియు నగు నీ మోహము నీకీ విషమసమయమునం దెటనుండి దాపురించినది ?")

" క్లైబ్యంమాస్మగమః పార్థ నైతత్వయ్యుపపద్యతే
క్షుద్రంహృదయదౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠపరంతప!"

(" ఓపార్థా! నీవు ధైర్యహీనుడవు కావలదు. ఇది నీకు శోభ గూర్చదు. హృదయముయొక్క క్షుద్రదౌర్బల్యమును ద్యజించి యో పరంతపా! లెమ్ము")

మోహావేశపరుఁడై, అశ్రుపూర్ణ వ్యాకుల నేత్రుడై ధర్మప్రబోధ మొనర్పవలసినదిగా ప్రార్థించినాడు. అది ద్వాపరయుగమునం దవతారపురుషుడగు శ్రీకృష్ణుడు, ప్రాపంచిక సంఘటనలకు హృదయస్థైర్యమును గోల్పోయిన సవ్యసాచికి గీతోపదేశ మొనర్చిన పరిస్థితులు. ధర్మాధర్మ నిర్ణయ

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

మొనర్చినందుననే ద్వాపర యుగావతారపురుషుడు శ్రీకృష్ణుడే యని యెఱింగి పూజించుచున్నాము.

మనది కలికాలము. ఈ యుగమునందు మానవ హృదయ పరివర్తన మెట్లున్నదో దూరదృష్టి కలిగిన వారికి విదితమే. ప్రస్తుతము ప్రాచ్య పాశ్చాత్య దేశీయుల మనోరీతులు, అభిలాషలు, ఆశయములు పరస్పర విరుద్ధములై యున్నవి. పాశ్చాత్యులయందు నాస్తికత, విషయాసక్తి, కర్మ వ్యామోహ పరతంత్రత రూపించును. ప్రాచ్య దేశీయులు సనాతనత్వమునందు విశ్వాసము గోల్పోయి, కర్మ వ్యామోహాసక్తులగు పాశ్చాత్యుల ననుకరించుటయం దభిరుచి గాంచి విషాదయోగ పరవశులై మెలగుచుండిరి. పాశ్చాత్యులు పదార్థ వస్తువిజ్ఞాన శాస్త్ర ప్రావీణ్యమును సంపాదించు నిరంతర కృషియందు లగ్నమనస్కులై, ఆధ్యాత్మిక తత్త్వ విజ్ఞానాభివృద్ధిని బొందజాలకుండిరి. ఆధ్యాత్మిక తత్వమును గ్రహించలేని దుస్థితియందున్న వారికి, ఆత్మైక్య సంధానము, భగవదారాధనా తత్పరత లభింపవు. ఆత్మైక్య సంధాన ప్రాప్తి లభింపనివారికి స్వాహంకృతి ప్రకోపించును. దాన ధర్మాధర్మ విచక్షణజ్ఞానము శూన్యమగును. విచక్షణావిచక్షణ జ్ఞానశూన్యతయే మానవునియందు పశుత్వము నాపాదించుటకు హేతువగును. నేటి పాశ్చాత్య నాగరితా విజ్ఞానముల నీరీతి వర్ణించుటకన్న వేఱుమార్గము లేదు. ఇంచుమించుగా పాశ్చాత్యఖండ వాసులందఱి మనోప్రవృత్తు లొకే రీతిగానే యున్నవి. స్వాహంకృతి మానవునియం దంకురించిన దాది, క్రమశః విపరీతాభివృద్ధి గాంచి వినాశకారణమగును.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

విశ్వకల్యాణభావము సనాతన విశిష్టతత్వ శ్రేష్టత్వము నెఱుంగుటవలననే కలుగును. నాస్తికులగు పాశ్చాత్యులకు విశ్వకల్యాణభావ మెట్లు జనించును? కనుకనే వారు కర్మ వ్యామోహ పరతంత్రులై, ఆధ్యాత్మిక విజ్ఞానమును గోల్పోయి, పాషాణ సదృశ హృదయములతో, మారణ శతఘ్నికా యంత్రాధారమున మానవవినాశము నొనర్ప సిద్ధపడుచున్నారు. ఆధ్యాత్మిక దృష్టిగలవాని హృదయము నవనీత సమానము. నాస్తికుని హృదయము కర్కశము. సర్వమానవ సౌభ్రాతృత్వము, అవ్యాజానురాగ సంపద, ధీరత్వము, శాంతి, ఓర్పు, పట్టుదల మొదలగు విశిష్టగుణ సంపత్తి సర్వస్వము భగవదార్పణ మొనర్చి, మానవ శ్రేయస్సుకొఱకు పాటుపడదలచియే బ్రతుకునట్టి మహాత్ములకు కలుగును. గాని, కర్కశ హృదయులకు కలుగదు. కర్మసాధన ముఖ్యులు పాశ్చాత్యులనుటలో శ్రీకృష్ణు డానతిచ్చిన కర్మయోగము నవలంబించువారలని తలచుటకు వీలుకాదు. సక్రమ విశిష్ట కర్మయోగావలంబకుల కాధ్యాత్మిక సంపద దానంతట అదే కలుగును. పదార్థ శాస్త్రజ్ఞానము వలన నది సమకూరదు. ఎవ్విధముగ నాలోచించినను, పాశ్చాత్యుల కాత్మవిశ్వాసము లేదని చెప్పకతప్పదు.

ఇక భారతీయుల విషాదయోగ పరవశత్వమున కేమి కారణము?. మనము సనాతన ధర్మమును పూర్తిగా విస్మరించి, నికరమైన నాస్తిక మతమును స్వీకరించలేదు. మన హృదయములందు సనాతనధర్మ నాస్తికత సమ్మర్దనము తటస్థమగుచున్నది. ఇది రెండును పరస్పర విరుద్ధములు గనుక నేటి

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

హృదయసంకులము జఱుగుటకు వీలుకలిగెను. సమ్మర్దనమే గాని, సమ్మేళనమగుట యసంభవము గనుక మన నిత్య జీవితమునందు ద్వివిధ పరివర్తనము గన్పించును. "వేలకు వేలేండ్లు ఘోరతపస్సు సలిపి, ఆధ్యాత్మిక సంపదను గాంచి, విశిష్ట విజ్ఞానమూర్తులై, చిరకాలము భారతదేశము కళ్యాణ ప్రాప్తి గలిగి వర్ధిల్లుగాత!" యని దీవించిన మన పూర్వుల శుభాశీర్వాద ధ్వనియే, యింకను సనాతన ధర్మ విశిష్టత నెఱుంగవలసినదని మన హృదయములను మేల్కొల్పు చున్నది. ఐనను ఆత్మవిశ్వాసము, భగవదారాధనాసక్తి, మనలో కాలపరివర్తనమువలన, నాస్తికులగు పాశ్చాత్యుల విజ్ఞానమును సంపాదింపవలెననెడి కుతూహలమువలన నివురు గప్పిన నిప్పువలె మరుగుపడియున్నది. దాన సనాతనధర్మ శ్రేష్టత్వము విస్పష్టముగా గ్రాహ్యమగుటలేదు. మన పూర్వుల శుభాశీర్వాద మమోఘము; దాని ఫలితమువలన ప్రతి భారతీయునికి నాస్తిక మతపిచ్చి పూర్తిగా ప్రాప్తించదు. సృష్టియందే మనకు భగవద్దత్తమైన ధర్మాధర్మ విచక్షణాదృష్టి నుపయోగించుకొన గలిగినవానికి సనాతన ధర్మపథమే గోచర మగును. అది లేనివానికి ధర్మాధర్మఫలిత తారతమ్య మెఱుక బడదు. నిర్ణయజ్ఞానము లేనప్పుడు విషాదము కలుగును. నేడు ప్రతి సామాన్య భారతీయుని హృదయమందీ విషాదము కనిపించును.

ఆధ్యాత్మిక తత్వ విజ్ఞాన ముండవలసినంత లేనందున పాశ్చాత్యులకు విషయాసక్తమైన కర్మవ్యామోహ పార వశ్యత; సనాతనధర్మ నాస్తిక మత సమ్మర్దనము కలిగి, నిర్ణయ

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

జ్ఞానము గోల్పోయినందున భారతీయులకు విషాదయోగ పారవశ్యత సంప్రాప్తమైనవి. ఇట్లనుట సహేతుకమేయగును.

పరస్పర విరుద్ధములగు ధర్మాధర్మముల నవలంబించు వారలకు సక్రమ మార్గమును బోధించుటయే యవతార పురుషుని ముఖ్యధర్మము. అధర్మ ప్రవర్తకులు కౌరవేయులని, ధర్మాసక్తి తత్పరులు పాండవులని గ్రహించియే శ్రీకృష్ణ భగవానుడు తొలుతనుండి పాండునందనుల పక్షము వహించెను. సాక్షాత్పరబ్రహ్మమూర్తియగు శ్రీకృష్ణుడు వహించిన పక్షమువారే ధర్మప్రియులని యెఱుగుట సులభముకాదా? ధార్తరాష్ట్రులు శ్రీకృష్ణుని యవతార రహస్యము నెఱుగజాలని మూర్ఖులు. తమకు వ్యతిరేకులగు పాండవుల పక్షమున భగవత్స్వరూపు డేలచేరెనో తెలిసికొనుటకు వారి కసాధ్యమైనది. ఐనా శ్రీకృష్ణు డెన్నిపర్యాయములో వారధర్మము నవలంబించుచున్నారని హెచ్చరించి, సక్రమ మార్గమున నడువవలసినదని బోధించినాడు. కాని మూర్ఖత్వమున, స్వాహంకృతివలన, వారు తమ మతమును మార్చుకొనజాలక పోయిరి. అందువలననే పాండవ పక్షపాతి యైనాడు యదుకుల ప్రదీపకుడు. ధర్మమునకన్న నధర్మము నానాటికి వృద్ధిజెందుచు, సృష్టిక్రమమునకు విఘాత మేర్పడుచున్నందున, ధర్మస్వరూపుడగు శ్రీకృష్ణుడు, ధర్మతనయులగు పాండవులను, అధర్మవర్తనులగు కౌరవులతో సమరమొనర్ప సిద్ధపఱచినాడు. ధర్మవిజయము చేకూరవలసిన సమరమునందు విషాద మోహావేశపరుడై, పార్థుడు విపరీత మనోపరిణామము నెఱింగించినప్పుడు, ధర్మస్థాపనార్థమై, అధర్మమును నాశమొనర్చు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

టకై, యుత్కృష్టధర్మము నుపదేశించినాడు. ధర్మవిజయ, పునరస్థాపనలకే యవతారమెత్తినాడు. కనుక, శాశ్వత ధర్మ తత్త్వమును ప్రపంచమునకు జాటినాడు.

పరీక్షిత్తుని యనంతరమే అధర్మము తిరిగి ప్రారంభించె నని చెప్పవచ్చును. అతనితోడనే ద్వాపరయుగ మంత మొందెను. ద్వాపరాంతముననే కలి (అధర్మమూర్తి) ధర్మ దేవతను బాధింపదొడగెను. కాని ధర్మరక్షకుడగు పరీక్షిత్తు కలిని నోడించెను. కలి విజృంభణమే కలియుగారంభము. ఎంతకాలానికో, ఎట్టి విఘాతమునకో ధర్మము గడచిగాని పూర్తిగా అధర్మము రాదు. ప్రస్తుత యుగారంభమునుండి నేటివఱకు జఱుగుచున్న ధర్మాధర్మ సంఘర్షణ ఫలితమే నేడు మనము చూచుచున్న ప్రపంచ పరివర్తనమునకు మూల కారణము. ధర్మమునకన్న, అధర్మ ప్రాబల్యమే-మార్పు కలుగునప్పుడు-త్వరగా సిద్ధించును. మానవుడు సజ్జనుడగుట కన్న, దుర్మార్గుడగుట సులభము సత్వరముగదా!

పైన బేర్కొనపడిన క్లిష్టపరిస్థితులందు జన్మించిన మహాత్మునిలోన గల ప్రత్యేక విశిష్టత యేమి ? ఆయనలో గల సత్యాహింసా ప్రతినిష్ఠయే ధర్మతత్పరతను జాటును. నేడు నూటికి తొంబదితొమ్మిదిపాళ్లు భారతీయులయం దాయ నకుగల ధర్మతత్పరత కనిపించదు. వారియందది శూన్యమన వచ్చును. ప్రతివాని హృదయమునం దధర్మప్రాబల్యమే మెండు. అధర్మమువలన బ్రకోపింపబడినదే నాస్తికవాదము !

౨

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

పూర్వుల శుభాశీర్వాద నినాదము ప్రతిధ్వనింపవలసియుండ మన హృదయములం దట్లు జరుగకుండుటకు గారణభూత మైన దౌర్భాగ్యపరివర్తనమే నాస్తికత!! తిరిగి ఆ నినాదము మనము స్వచ్ఛముగా వినబడునట్లు సలుపుచున్నాడు మహాత్ముడు. అనగా మన హృదయములందు మార్పు కలుగ జేసి, ధర్మ సందేశము నొసగుచున్నాడన్నమాట. అధర్మ ప్రాబల్యము వలన మోహావేశపరులమై అజ్ఞానాంధకారమున నిద్రించు చున్న మనకు సత్యసూర్యకిరణప్రసారమున మేల్కొల్పి, జ్ఞానభిక్ష నిడి, ధర్మపథమున నడువ నొనర్చు మహాత్ము డవ తారపురుషుడు కాకుండునా? నిశ్చయముగా ఆయన యవ తారపురుషుడే. ఎప్పుడు మనకు నాస్తిక మతపిచ్చి వదలి, ఆత్మవిశ్వాసము కలిగి, సద్ధర్మపథమున నడువగలిగెద మో, అప్పుడే మనకు పూర్వుల శుభాశీర్వాదఫల మబ్బును. అప్పుడే మనకు ఆధ్యాత్మిక విజ్ఞానాభివృద్ధి కలుగగలదు. అప్పుడే మనకు విషాదయోగ పారవశ్యతనుండి విముక్తి లభించును. ఆ తరువాతనే పాశ్చాత్త్యులకు, వారి ఆత్మాభి వృద్ధి నిరోధకకర్మ యోగాసక్త పారతంత్ర్యమునుండి బైట పడుటకు వీలు కలుగునట్లు జ్ఞానభిక్ష నిడగలము. అది సమ కూరిననాడే విశ్వకల్యాణము సాధ్యమగును.

అవతారపురుషుడని యెఱుగబడిన గాంధీమహాత్ముడు మానవ జాత్యుద్ధరణకై సల్పిన విశిష్టకార్యము లేవి? శ్రీకృష్ణ భగవానుడును, మహాత్ముడును అవతారపురుషులనియే తలప బడినారుగదా? వారి యసాధారణ కార్య కలాపమం దెంత వఱకు సామ్య తారతమ్యములు గలవు? విచారింతము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

శ్రీకృష్ణుడు ద్వాపరయుగమునం దవతరించిన యవతారపురుషుడు. పసితనమునందే యమునానదియందు వసుదేవునికి మార్గమును జూపించుట, పూతనను బరిమార్చుట, శకటాసురుని వధించుట, కాళింగ ఫణిఫణాగ్రమున నిర్భయముగా నృత్యం బొనరించుట, అక్రూర కుబ్జాదులను బ్రోచి గమ్యస్థానమును జేర్చుట, దుష్టరాక్షసులతో సహా కంసభూపతిని వధించుట, గోవర్ధనధారియై గోపగోపీ జనములను, గోగణమును రక్షించుట, అన్నిటికన్న మిన్నయైన ధర్మాధర్మసంఘర్షణయందు సామాన్య మానవునివలె తాత్కాలిక భౌతిక పరిస్థితులకు విషాదమొందు పార్థునికి స్వకర్మనిర్వహణ శ్రేష్టత్వమును బోధించి, ఆతనితో యుద్ధమును జేయించి, "ధర్మమేవ జయతి" యని చాటుటకు ప్రబల తార్కాణముగా ధర్మస్థాపన మొనర్చుట శ్రీకృష్ణుని యద్భుతచర్యలు. అట్టి యసాధారణ చర్యల నొసరించినందుననే ఆయినను భగవదవతారమని పూజించుచున్నాము.

మహాత్ముడు కలియుగమునందు జన్మించెను. ఆయనకు గల ఆత్మవిశ్వాసమే, అకుంఠిత ధైర్యసాహసములే, సత్యాహింసా వ్రతనిష్ఠాగరిష్ఠతయే, విశ్వమానవ కళ్యాణాభిలాషయే అవతారపురుష లక్షణములు. సామాన్య మానవులకును, మహాదివ్యశక్తి గలిగిన అవతారపురుషునికి గల భేదమేమి? మహత్తరకార్యములను నిరాటంకముగా, విజయవంతముగా నొనర్చుటకు కారణభూతమైన దివ్యశక్తియే. అట్టి దివ్యశక్తి మహాత్మునియందు కలదు. దాననే ఆయన నవతారపురుషుడని భావించి పూజించుచున్నాము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

రెండవ ప్రకరణము.

ద్వాపర యుగ పరిస్థితులు.

ద్వాపర యుగావతార పురుషుడగు శ్రీకృష్ణుడు జన్మించినప్పటి భారత దేశపరిస్థితులు, నేటిపరిస్థితులు ఎట్లుండెనో విచారింతము.

ద్వాపర యుగమునందు భారతీయులకు దైవభీతి, పాపపుణ్య విచక్షణ, ఆధ్యాత్మిక తత్వాభిలాష ఏకొద్దిమందికో తప్ప తక్కినవారికందఱికి గలదు. అప్పుడు హిందూమతమే తప్ప అన్యమత సంపర్కము లేకుండెను. నేటివలె వర్ణసంకరము పూర్తిగా కలుగలేదు. దాయాది శతృత్వమే స్థూలదృష్టి నాలోచించిన కౌరవ పాండవ యుద్ధకారణము. పూర్తిగా నాలుగు పాదములతో ధర్మదేవత సంచారమొనర్పవలసిన యుగమునందే పరిస్థితులలో నెవరివలననైనగాని విఘాత మొనర్పబడిన నది ధర్మరక్షకుల దృష్టిలో మహానర్థకమే. దానిని దొలగించి ధర్మప్రచారమును సక్రమముగా నెరవేర్చుటకే భగవంతు డవతారమెత్తును. అధర్మము జరుగకుండుటకు సజ్జనులు, ధార్మికులు తమ యావచ్ఛక్తిని వినియోగింపజాలుదు రేకాని, పూర్తిగా దానిని తుడిచిపెట్టలేరు. దానికి భగవానుడే పూనుకొనవలెను. నేటి పరిస్థితులకు, ద్వాపరయుగ పరిస్థితులకు చాల వ్యత్యాసము కలదు. ధర్మవిఘాతమునకు బాల్పడు దుష్టశక్తుల నడంచుటయే శ్రీకృష్ణ భగవానుని కర్తవ్యమైయుండెను. అంతేకాని యిప్పటివలె

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ద్వాపరమునందు భారతదేశము మతసాంఘిక రాజకీయ క్లిష్టపరిస్థితులకు గురి కాలేదు. ఏ మహోద్యమమునందును విజయము సమకూరినప్పుడుగాని, విజయసూచక చిహ్నములు గోచరించినప్పుడు గాని, దాని ముఖ్యాశయములను బహిరంగ పఱచుట జఱుగుచుండును. దాననే శ్రీకృష్ణుడు విజయునికి ధర్మయుద్ధ పద్ధతులను, స్వధర్మ పరిత్యాగమువలన కలుగు నష్టములను స్పష్టపఱచినాడు. ఆయన యవతారపురుషుడు కనుక, పార్థుడు దేవతాంశ సంభూతుడు కనుక ఉపదేశము నందు యావత్సృష్టి క్రమరహస్యములను, వివిధ మానవ హృదయ ప్రవృత్తులను, భౌతిక దేహమునందు కర్మ ప్రాబల్య మున నుంచబడిన భగవదాంశమగు జీవాత్మకును, పరమాత్మ కునుగల సంబంధమును, జీవాత్మ పరమాత్మల మహత్తర శక్తి సామ్య తారతమ్యములను, విశ్వమునందు గోచరమగు పర మేశ్వరుని చిద్విలాస సౌభాగ్య నిర్ణయమును, వర్ణాశ్రమా చార ధర్మములను, యింకా ఉత్తమోత్తమ రహస్యములను ఆనతిచ్చినాడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

మూడవ ప్రకరణము.

నేటి దేశపరిస్థితులు.

మహాత్ము డవతరించిననాటి దేశపరిస్థితులు వేఱని పైన బేర్కొనియుంటిని. ప్రజాహృదయ ప్రకృతి పూర్తిగా మారినది. మానవులు నైతికబలమునం దవిశ్వాసము కలిగి, దౌర్జన్యమునకు గడంగిరి. వర్ణాశ్రమధర్మముల ననుసరించువారు తక్కువైరి. ఆత్మవిశ్వాసమనినగాని, భగవదారాధనయనినగాని పరిహాసముక్రింద తేలినది. సర్వమానవ సౌభ్రాతృత్వ విశాలభావమును వీడి, స్వాహంకృతివలన నాలుగు వర్ణములవారు తమలో తామే తారతమ్యముల నెంచుకొన దొడగిరి. దాన బూర్వాచార నియమము లడుగంటినవి. స్వాతిశయము ముదిరినకొలది, వర్ణాశ్రమ ధర్మములను దూలనాడజొచ్చిరి. తత్రాపి వర్ణసంకరము పొడసూపెను. సాంఘికముగ నెన్నియో దౌర్జన్యములు, వంచనలు జఱుగుచుండెను.

ఇక రాజకీయముగ దేశము పరాధీనమైపోయినది. కేవలము పశుబలముమీద నాధారపడి, నైతికశక్తి లేక దికమకలుపడు పాశ్చాత్త్యులు పాలించుచుండిరి. వారి ప్రాపకము మీఱినకొలది భారతీయులు పూర్వాచార నియమములను, ఉత్తమాదర్శములను, ఆధ్యాత్మికాభివృద్ధి కారకభావమును విస్మరించి, క్రమేణా పశుబలముపై నాధారపడజొచ్చిరి. తమ దేశము, తమ జాతి, తమ మతము, తమ

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ధర్మము, తమ వ్యక్తిత్వము, తమ అభిలాషలు, ఆశయములు మరచి పాశ్చాత్యుల ననుకరింప బ్రయత్నించుచుండిరి. రాజకీయముగగాని, సాంఘికముగగాని, ఆచార నియమముల పరికారముగగాని ప్రాచ్య పాశ్చాత్య దేశము లుత్తర దక్షిణ ధృవములవలె పరస్పర విరుద్ధములు. ఐనను కాల వైపరీత్యమున భారతీయులు పాశ్చాత్యుల ననుకరించిరి. అనుకరణ వ్యామోహామునందే మైమఱచియున్న భారతీయులు తమ కితటులవలన గలుగు దోహ్రమును గుర్తింపజాలకుండిరి. ఈ ప్రమత్తతవలననే భారతజాతి దాస్యశృంఖలాబద్ధమైనది. దాన సహజ ధీవికాసమును, ప్రతాపమును, వ్యక్తిత్వమును గోల్పోయి నిస్సహాయస్థితి నందవలసివచ్చెను.

ఇంతకన్న విషమపరిస్థితు లింకేమికావలెను? ఆర్థికముగ, రాజకీయముగ, సాంఘికముగ జాతియంతయును ప్రాధాన్యతను, స్వాతంత్ర్యమును గోల్పోయెను. మహాత్ముడు ఈ క్లిష్టసమయమునం దావిర్భవించి, జాత్యుద్ధరణకు బూనుకొనెను. అంతేకాదు. ప్రతిమానవునిలో సృష్టిసిద్ధమైన నైతిక శక్తి రేకెత్తించి, దానితో పాశ్చాత్యుల పశుబలము నెదిరించుటకు బ్రారంభించినాడు. ప్రపంచమునందు బాగుగ బాతుకొని పోయిన పశుబలప్రాముఖ్యతాభిప్రాయములు నశించినగాని, నైతికశక్తి మహాత్మ్య మెఱుకబడదు.

—:—

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

నాల్గవ ప్రకరణము.

రాజకీయవాతావరణము.

ఏ దేశమైన గానిండు. దానియొక్క, ఆ జాతియొక్క వినాశాభివృద్ధులు ముఖ్యముగా రాజకీయ వాతావరణము మీద నాధారపడియుండును. రాజ్యాంగవిధానమునందు భేద ముండవచ్చును. కాని అది నెరవేరుటకు స్వాతంత్ర్యము తప్పని సరియగును. స్వాతంత్ర్యముమీదనే ప్రతిజాతియొక్క ఆధ్యాత్మిక, సాంఘికార్థికాభివృద్ధి ఆధారపడియుండును. అది లేని నాడు సర్వము శూన్యమే. ప్రపంచజాతులయందు పరస్పర సామరస్యము స్థిరపడియున్నచో, నాగరికత సర్వతోముఖముగ నభివృద్ధిజెందును. ఏ యొక్క జాతియైన వెనుకపడినచో దానిని తక్కిన జాతులు పైకి తేవలెను. బలహీనమైన జాతిని శక్తివంతముగ జేయుటయే నాగరికత యనిపించుకొనును. కాని దానిని స్వాధీనపఱచుకొనుట స్వార్థము, అక్రమము, అనాగరికతా లక్షణము.

మన దేశము చాలకాలమునుంచి పరాయి రాజుల దండయాత్రలకు గురియగుచువచ్చినది. క్షాత్రతేజముతో దేదీప్యమానముగ బ్రకాశింపవలసిన హిందూరాజులు స్వాతంత్ర్యమును గోల్పోయి, పరాయివానికేల సామంతులైరి? వారిలో వారికుండే పరస్పర కలహములు, అసహనము, యీర్ష్య మొదలగు దుర్గుణములే కారణము. వారి మనస్పర్థలను గ్రహించి, సమయమనుకొని పరదేశస్థులు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

పరస్పర కలహములను రెచ్చగొట్టి తాము బాగుపడుచుండిరి. హిందూరాజులు మూడవవాని కుట్రవలన మనము పాడగుచున్నామని గ్రహించుకొనలేక, అధికారవాంఛవలన స్వవినాశమార్గముల నే యన్వేషించిరి. క్రమశః వారియందు సాంఘీభావము సన్నగిల్లుచున్నందున, తురుష్క రాజులు దండెత్తి, దేశభాగ్యమును కొల్లగొట్టుకొనిపోయిరి. తదుపరి కొన్నినాళ్ళకు మొగలు వంశస్థులు హిందూదేశము నోడించి, స్వంత రాజ్యమును స్థాపించినారు. హ్రస్వదృష్టి గలవారై, మత సహన దూరులై ప్రవర్తించ దొడగిరి. ఈ పరాధీనత వలన, అన్యమతస్థుల పరిపాలనా ఫలితమువలన, హిందూదేశమునం దన్నివిధముల మార్పు కలిగెను. స్వజాతీయుడగు రాజు పరిపాలించుచున్నప్పుడు జాతిధర్మము సురక్షితమగును. గాని, వేఱు జాతివానివలన నట్లు పొసగునా ? మూడువందలేండ్లు ఆ మొగలు ప్రభుత్వ మవిచ్ఛిన్నముగ సాగినతరువాతయవసానదశకు రాగడంగినది. దాని నిష్క్రమణము, బ్రిటీషు ప్రభుత్వ స్థాపనారంభ మొకేసారిజఱిగినది. ఇట్లని చెప్పుటకు వీలు కలదు. ఎట్లన, మొగలు సామ్రాజ్యము క్షీణించిన తరువాత బ్రిటీషువారు తమ ప్రభుత్వమును నెలకొల్పుటకు ముందు మధ్యకాలములో భారతీయు లేమైన ప్రభుత్వమును నడపినారా? లేదు. ఒక సామ్రాజ్యము క్షీణించు దశలో నున్నప్పుడు దానికి బదులు మఱియొకటి స్థాపింపబడుటకు కొంత వ్యవధి పోరాటములతో గడచిపోవును. అది సహజమే.

మొగలుల కాలమునందు భారత దేశములో హిందూ

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

మహమ్మదీయ జాతులకే సంఘర్షణ ముండెడిది. ఆ సంఘర్షణము పాలక పరిపాలితుల మధ్యనే. కాని ఆంగ్ల ప్రభుత్వము వచ్చినతరువాత దురదృష్టవశాత్తు యీ యిరు తెగలవారికి సంఘర్షణ విషమపరిస్థితులను చాల్ప దొడగినది. అది కారణముగా మతస్వాతంత్ర్యాభిలాష హెచ్చయినది. ఆ అభిలాష రాను రాను సంకుచితాభిప్రాయములతో బలపఱుపబడి, స్వమత భూషణకు, పరమత దూషణకు దారితీసినది. మత కలహ కారణమైనది. ఇరుజాతులు మతావేశమున బద్ధవిరుద్ధమును బూనియుండిరి. ఈ కలహముల మూలమున దేశ గౌరవాభివృద్ధుల కెంత హాని కలుగునో గ్రహింపజాలక పోయిరి. హిందూ మహమ్మదీయ మత సాంప్రదాయముల ఫలితముగా భారతజాతియొక్క మతవిధాన పరిణామమునందు మిశ్రిమతత్వము నెలకొనబడినది. ఈ దురదృష్టమునకు దోడు పాశ్చాత్య నాగరికత కొంత మార్పు తెచ్చినది. ఇప్పుడు హిందూదేశమునందు హిందూమహమ్మదీ యాంగ్ల త్రివిధ మతసంకలిత విధానమే ప్రస్తుత సాంఘిక పరివర్తనమునకు మూలకారణము. త్రివిధ మతావలంబకులయెడ సామరస్యమునకు బదులు ద్వేషము కానిపించుచున్నది. ఇట్టి పరిస్థితులు నేటి యుగమునం దొక భారతదేశమునందే తప్ప మరొక దేశమునం దెచట నింత విషమించియుండలేదు. ఎన్ని మతములకైనను భారతమాత శరణ్య మివ్వగలదు, ఇచ్చినది. కాని సామరస్య భావమే స్థిరపడియుండినచో సంతోషము కలిగెడిది. తద్విరుద్ధము సంభవించినందుననే స్వాతంత్ర్య నిరోధక ప్రయత్నముల కనువు దొరికెను.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

పైన జెప్పబడిన ప్రకారము దేశస్వాతంత్ర్యములేనిచో అభివృద్ధి కలుగజాలదు. మనభారతదేశమునకు స్వాతంత్ర్యము లేనందున నిట్టి అగచాట్ల ననుభవించవలసివచ్చినది.

పాలక పరిపాలితులయెడ బరస్పరైకమత్యము, భక్తివిశ్వాసములు శూన్యమైనవి. అందును పాలకజాతి వేఱు, పాలితుల జాతి వేఱు. నైతిక విశ్వాస శక్తులున్నప్పుడే విభేదములు కలుగకుండ సామరస్యము వివిధజాతులయందు లభించును. తాత్కాలిక పరాధీన దశకు గాలక్రమమున వచ్చినను, ఏ జాతియును స్వాతంత్ర్యభావమును వదలి దాస్యమున కంగీకరింపదు. తరుణ మేఱుదెంచినప్పుడు, ప్రతిజాతియు పరాధీన విముక్తికొఱకు సర్వశక్తులను వినియోగించి పోరాడుట సహజము. భారతమాత గర్భమున మెలగుచున్న హిందూ మహమ్మదీయ జాతులు పూర్వమొకప్పు డేకఛత్రాధిపత్యము ననుభవించినవేగనుక స్వతంత్రభావములు రేకెత్తినప్పుడు దాస్యశృంఖల విసర్జనోప యోగకర ప్రయత్నములను సల్పుచుండెను. కాన యీ రెండు జాతులు పరస్పర వైషమ్యమును మఱచి, ఐకమత్యముతో మెలగుచు స్వాతంత్ర్యమును సంపాదించుటకు బోరాడిన నెంతయో బాగుండెడిది. కాని అట్లు జఱుగుటలేదు. వైషమ్యమున నైక్యభావమును దలపెట్టుట లేదు. వేఱువేఱుగా నెవఱికివారు ప్రయత్నించుచున్నారు. కనుకనే యింతవఱకు నెవఱికి విజయము చేకూరుటలేదు. వీరి పరస్పర వైషమ్యమువలన నాంగ్లప్రభుత్వమునకు దలవని తలంపుగా కావలసినంత బలము సమకూరుచున్నది. స్వాతంత్ర్య ప్రియులు తమకు పరాధీనతను గల్పించినవారి కెన్నడును

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

బుద్ధిపూర్వకముగా సాయపడరు. అది యసంభవము. కలహములవలన దృష్టియందుంచుకొనిన ఆదర్శముల కేలాటి విఘాతము కలుగుచున్నదో గ్రహించుకొనజాలని స్థితిలోనున్నంత వఱకు విజయము లభింపదు. ఒకజాతి నణగద్రొక్కుటకు నితరులతోచేరి కుట్రలుసలిపిన నది మహాద్రోహము. ఒకదేశమునకు సంబంధించిన వారంతఃకలహము లున్నంతమాత్రమున నితరులకందు ప్రవేశమొసగరాదు. అట్టిది జఱిగినచో సర్వనాశనము సత్యము. ఈసంగతిని గ్రహించియే మహాత్ముడు ప్రప్రథమమున దేశస్వాతంత్ర్యోద్యమమునకుగడంగెను. షుమారొకటిన్నర శతాబ్దములనుంచి ప్రపంచజాతులందన్నిటిలో మిన్నయగు బలవత్తరమైన యాంగ్లజాతి భారతదేశమును పాలించుచున్నది. అన్నివిధముల మనలోనున్నశక్తి నణగద్రొక్కినది. మనము నిరాయుధులమొనర్పబడినాము. ప్రభుత్వ నిర్వహణభాగ్యమే లభింపనప్పుడు అయుధనిర్మాణ కార్యమెట్లు సాధ్యపడును? పరాధీనస్థితియందున్నజాతి రాజకీయముగ నెట్టి యభివృద్ధిని గాంచజాలదు. నిరాయుధులగు భారతీయులు అప్రతిహతాధునికయంత్ర సమన్వితులగు బ్రిటీషువారితోడ నెట్లు ప్రత్యర్థులై శస్త్రబలముతో పోరాడగలరు? ఇక మిగిలిన శక్తియేది? అది నైతిశక్తియే. దాని మహాత్మ్యమెన్నదరము గాదు. ఆత్మబలమును మించినదేదియు లేదు. శ్రీకృష్ణుడు:—

"నంఛిందంతిశస్త్రాణి, ననైనందహతిపావకః,
నచైనంక్లేదయంత్యాపో, నశోషయతిమారుతః"

("దీని (ఆత్మ)నిశస్త్రములు ఖండింపలేవు, అగ్నిదహింపలేదు, నీరుతడుపలేదు, వాయువెండింపలేదు")

అని ఆత్మనుగుఱించి వర్ణించినాడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

అయిదవ ప్రకరణము.

ఆత్మశక్తి వివరణము.

అచంచలమైన యాత్మవిశ్వాసముగలవాడగు మహాత్ముడు భారతీయుల నైతికశక్తిని ప్రోద్బలపఱచినాడు. అవతార పురుషునికి భగవదంశకలిగి ఆత్మవిశ్వాసముతప్పక ఉండితీర వలెనుకదా? కాలపరివర్తనము ననుసరించి భారతీయులందఱికి నైతికశక్తి మరుగుపడిపోయినది. దానికిబదులు పశుబల ప్రాబల్యము హెచ్చయినది. నైతికశక్తి మరుగువడిన ఆధ్యాత్మికతత్వము గ్రాహ్యముకాజాలదు. కనుకనే మహాత్ముడెంత నెత్తిన నోరుపెట్టుకొని మనలను నైతికశక్తిమీద నాధారపడి, ఆయుధబలముకలిగిన ప్రభుత్వముతో పోరాడవలసినదని ఉద్బోధమొసగినను ఉపేక్షించుచుంటిమి. పూర్తిగా నైతికశక్తి విస్మరణముకాని, పశుబలముమీద కేవల మాధారపడియుండుటకుగాని సంభవించినందున మనకా ప్రబోధము చెవులకు సోకుచున్నప్పటికి, ఆచరణలో నిరూపింపలేకపోతిమి. దాని విలక్షణత్వమును, విశిష్టార్థమును మనము గ్రహించలేదు. ఆత్మశక్తియనునది జాతిమతభేదములులేక, అందరికిని సమానముగానే భగవంతుడొసగినాడు. కాని దానియందు విశ్వాసముకలిగి, ఉపయోగించుకొనుటయందే మానవుని తెలివితేటలు నిరూపింపబడును. పాశ్చాత్యులనుసైతము వారి విషయాసక్తమైన కర్మవ్యామోహ పారతంత్ర్యమునుండి తప్పింపదలచియే, మనము సత్యాహింసా శస్త్రప్రయోగ

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

విధానము నుపదేశించినాడు మహాత్ముడు. మనకందరికి నాత్మశక్తిని ఉపయోగించుకొనవలెననే ఉత్సాహము, పట్టుదల కలిగినచో పశుబలముమీద నాధారపడు పాశ్చాత్యులను తప్పకుండ బరాజితులుగా నొనర్పగలము. మననైతికశక్తి విజయమునుగాంచి పాశ్చాత్యులు మనల ననుకరింతురు. అట్టి శుభసమయము దాపురించినప్పుడు భారతదేశము ప్రపంచమునందంతటను తలమానికముగా పరిగణింపబడును.

ఆత్మశక్తిముందర ఆయుధబలము వ్యర్థము. ఆయుధములు ప్రయోగించినకొలది తగ్గుచుండును. క్రొత్తవాటిని సమకూర్చుకొనుటకు కొంతవ్యవధిపట్టును. కాని ఆత్మశక్తి అట్లుకాదు. దానికి తరుగులేదు. అది యనంతము. కాలము గడచినకొలది, విశ్వాసము స్థిరపడినకొలది, అది దైనందినాభివృద్ధిగాంచును. దానికొఱకు భేద్యములగు కోటగోడలనవసరము. కోట్లకొద్దిధనమును వ్యయపఱచ నక్కరలేదు. ఈరహస్యము నెఱిగినవాడు కనుక మహాత్ముడు అహింసాత్మక సత్యాగ్రహమును బూనినాడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ఆరవ ప్రకరణము.

సత్యాగ్రహము.

సత్యాగ్రహమననేమి? ప్రతిపదార్థమును చెప్పవలసిన నిజమైన యాగ్రహమని స్ఫురించును. నిజమైన యాగ్రహము, బూటకమునకు తెచ్చిపెట్టుకొనిన ఆగ్రహమని విభేదాలున్నవా? మహాత్ముడు దక్షిణాఫ్రికాలోనున్న సోదర భారతీయులకష్టములను దొలగింప బ్రయత్నించురోజులలో "ఇండియన్ ఒపినియన్" అను నొక పత్రికను నడుపుచుండెను. ఆపత్రికావ్యాసములలో భారతీయులహృదయ ప్రవృత్తి నామూలాగ్రముగా వివరించినాడు. వర్ణింపనలవిగాని దౌర్జన్యములను, అక్రమములను కేవలము జాతిభేదమున పాశ్చాత్యులొనరించుచుండ వాటిని బోగొట్టుటకై భారతీయులను బురిగొల్పినాడు. తాను భారతీయులకు నాయకుడైనిల్చి సమరమును సాగించినాడు. నిరాయుధులుగా నొనర్పబడిన భారతీయులకు ఆత్మశక్తిమీద నాధారపడి పాశ్చాత్యుల నెదుర్చుటకన్న వేఱుమార్గము లేదని వారికాత్మ ప్రబోధమొనర్చినాడు. ఆపోరాటమందే అహింసావ్రతము, సత్యప్రియత్వము, దౌర్జన్యరాహిత్యవిధానము, ప్రతిపక్షహృదయ పరివర్తన విధానము మహాత్ముడు భారతీయులకు నుపదేశించినాడు. వాటివలన దలపెట్టనట్టి విజయము సమకూరినది. నిస్సహాయస్థితిలో క్రుములుచున్నజాతికి విదేశీయులను తిరస్కరించుటలో విజయములభించునని తలపవీలుగలదా? ఐనా, కార్య

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

సాఫల్యత లభించినది. మహాత్ముడు సూచించిన విధానమెంత సహాయకారియో, ఉత్తమమైనదో, భారతీయులకే కాక, తక్కిన జాతులవారికికూడ తెలిసిపోయెను. దౌర్జన్యమును, దౌర్జన్యముతో నెదుర్చకుండ, సౌమ్యపద్ధతులతో నెదరించిన దానినే ఇంగ్లీషులో "పాసివ్ రెసిస్టెన్స్" అని అందుము. పాశ్చాత్యులతో ధర్మయుద్ధ మొనర్చునప్పటినుంచి మహాత్ముడు "పాసివ్ రెసిస్టెన్స్" పద్ధతులనే యవలంబించెను. కాని ఆయనకు తనసిద్ధాంతములను సక్రమముగా వర్ణించగలపదము దీనికన్న మఱియొకటి ఏభాషలోనైనగలదా? అని తెలసికొనదలచెను. ఆయనకు ‡ .... అనుపదమునందుసైతము దౌర్జన్యవాసనలు వొడసూపెను. అబ్బా! ఎంత పరమశాంతమూర్తి!! కనుకనే యీమధ్య * "నాకెచటజూచినను దౌర్జన్యమే గోచరించుచున్నది." అని విచారపడినాడు.

రెసిస్టెన్స్ ("Resistance") అనగా ఎదుర్కొనుట, పాసివ్ ("Passive") అనగా శాంతితో కూడుకొనినది. శాంతియుతమైనను, ఎదుర్కొనుటలో ప్రమాదవశమున దౌర్జన్యమున కొక్కొక్కప్పుడు ప్రజాతత్వమునుబట్టి యవకాశము కలుగవచ్చును. అనుసరించుచున్న పద్ధతియందే యీలాటి యవకాశము కలుగుటకు వీలున్నప్పుడు దౌర్జన్యమునకు గుఱియగుచు హృదయాందోళననందు ప్రజలు శాంతముగా నుండగలరా? ఎట్టి నియమములు శాసింపబడిననూ, కొన్నిసమయములందు ప్రజలు

---

‡ Passive resistance.

* I smell violence in the air I breathe everywhere.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

వాటిని ఉల్లంఘించుట సహజము. ప్రజాతత్వ మొకేరీతిగా నుండుననుట వెఱ్ఱి. అదిభిన్నరీతులనుండును. ప్రజాహృదయ మును మహాత్ముని కెఱుగునట్టితర దేశ నాయకులెవరు నెఱు గరు. కనుకనే తనకు స్వాతంత్ర్య సమరనిర్వహణమునందు ప్రజలచర్యలందు దౌర్జన్యసూచనలు పొడసూపినప్పు డప్పుడు మహాత్ముడు సత్యాగ్రహమును నిలిపివేసెను.

తన సిద్ధాంతమునకు సరియైనపదము నెవరైన దెలిపిన బహుమాన మొసగ గలమని మహాత్ముడు ఇండియన్ ఒపినియన్ పత్రికయందు బ్రకటించెను. దక్షిణాఫ్రికాలో మహాత్ముని కను చరుడై, ప్రజల విశ్వాసపాత్రుడని పేరుగాంచిన మగన్ లాలు గాంధి, తనకుదోచిన పదమును బ్రకటించినాడు. అది "సత్"=సత్యమునందు + "ఆగ్రహ" పట్టుదలగలిగియుం డుటయని. రెంటికిని సంధి కలిపిన "సదాగ్రహ" యగు చున్నది. ఈపదము మహాత్మున కెంతయో నచ్చినది. కాని దానియర్థము సువ్యక్తముగ నుండ లేదనితలచి "సత్యాగ్రహ" అను తాను మార్చినాడు. అప్పటినుంచి మహాత్ముని రాజకీయరంగ పోరాటవిధానమునకు సత్యాగ్రహమని పేరువచ్చినది.

సత్యాగ్రహమన నేమి? సత్యమునందు పట్టుదలగలిగి యుండుట. దౌర్జన్యము నెదుర్కొనునప్పుడు సత్యముతో ఏమి యవసరము? అసత్యవాదికి హృదయపారిశుధ్యముం డదు. అది లేనప్పుడు ఆత్మవిశ్వాసము, తద్వారాశక్తి ప్రబోధము కలుగనేరవు. సత్యప్రియునికే ఆత్మశక్తిమీద

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

విశ్వాసము కలుగదు. కనుక మహాత్ముని సిద్ధాంతము ననుస రించి దౌర్జన్యము నడపదలచినచో, సత్యాహింసలు ప్రధాన ముగా పాటించి వర్తిలవలెను. సత్యాహింసల నాచరణయం దుంచి పోరాడువాని హృదయమునందు భీతికలుగజాలదు. గాన నతనికి విజయము నిశ్చయము. దౌర్జన్యపద్ధతుల నవలం బించువాని హృదయమునందును కరుణాభావముండి తీరును. ఆకరుణాభావమును రేకెత్తించుటయే యీ సత్యాహింసల గొప్పతనము. ఎంత బాధించినను సహించుకొనువారినిజూచి దుర్మార్గుని కెప్పటికైన జాలికలుగక మానునా? ఫొగత్త యనిపించుకొననిచో మహాత్ముడు ఏసుక్రీస్తుయొక్క అపరావ తారమని చెప్పవచ్చును. క్రీస్తు ఏమనినాడు? *"ఒక చెంపమీద కొట్టిన, రెండవ చెంప చూపించుము." అనిగదా బోధించినది

కరుణజనించినప్పుడు సౌమ్యవర్తనుడై, తనతో పోరాడు వాని ఆశయములను మన్నించితీరును. ఈమార్పునే హృదయ పరివర్తనమని చెప్పుదురు. శత్రుహృదయమునందు పరివర్తన మును గలిగించుటయే అతనికి పరాజయమును గలిగించుట. ఆయుధబలమున నీహృదయ పరివర్తనము సాధ్యపడునా? సంపూర్ణవిజయముగాని, పరాభవముగాని తటస్థించును. అంతే! కాని అహింసాత్మక సత్యాగ్రహవిధానమువలన కలిగిన విజయము శాశ్వతము. విజయానంతర మిరుకక్షుల హృదయమునందు ప్రేమ యంకురించునుగాని, పరాజయము కలిగిన దేయని యీర్ష్యావేదనలుండవు. బలవంతుడు ప్రేమ

* "Given a slab on the left cheek, turn the right for another".

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

వలన నోడింపబడుచున్నాడుగాన అతనిలోతిరిగి విజయ కాంక్ష కలుగదు. నానాటికి బరస్పర గౌరవప్రేమలు వృద్ధి జెందును. దౌర్జన్యమువలన ప్రేమజనించుట కలలోనివార్త. సత్యాగ్రహమువలన నాలస్యముగా జయములభింపవచ్చును. కాని పైన జెప్పినట్లది చిరకాలముండును. విజయము లభించుట కాలస్యమైన నది శత్రుపక్షమువారి హృదయస్థితిని బట్టి యాధారపడియుండును. ఎంతదుర్మార్గుడైన నంతయాలస్యమగును. సత్యాగ్రహమునందు విరోధియెడ ప్రేమజూపవలసియుండును. అట్లొనర్చుట ఆత్మవంచనగాదా? కాదు. ఏలన తొలుత సత్యాగ్రహమొనర్చువారి హృదయములు ప్రేమపూరితములై యుండవలెను. ప్రతిపక్షికేమాత్రము దౌర్జన్యమొనర్పగూడదు. దౌర్జన్యమొనర్పుచుండెనని తెలిసిన, విరోధి దానినణచుటకు తన సర్వశక్తులను వినియోగించును. ప్రేమకులొంగని వస్తువేలేదు. అట్టియెడ హృదయముగల ప్రతివాడు ప్రేమవలన నోడింపబడును. ప్రతిక్రియనొనర్చుటకు వీలులేనప్పుడు చేయవలసినదేమి? నిశ్చలమగు మనస్సుతో, ధైర్యమునువహించి, సహనశక్తిగలిగి, ఎట్టి దుండగములకైన నోర్చుకొనుటవలనే ఆత్మప్రబోధము కలుగగలదు. సహనమువహించుట, స్వార్థత్యాగమొనర్చుట, ఎదుటివాటిపైన ప్రేమజూపుటయనునవే సత్యాగ్రహికిగల ప్రబలాస్త్రములు. మహాత్మునికి అహింసావ్రతమనిన నెంతయో యిష్టము. ఆయిన యందాపాదమస్తకము శాంతినెలకొనియున్నది. ప్రమాదవశముననైనగాని యెవరికి హానినొనర్పడు. పరుషవాక్యములనాడడు. తప్పడుత్రోవల నడచు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

వానిని ప్రేమపాశములతో బంధించి సక్రమ మార్గమునకు రప్పించును. ఎంత ఘనకార్యమైనను నహింసాశస్త్ర సహాయమున నొనర్పగలనని ప్రతిన గావించెను. ఆ విషయమును భారతీయులకే కాదు. పాశ్చాత్యులకుకూడ తెలిపినాడు. దక్షిణాఫ్రికానుంచి భారతదేశమునకు వచ్చినతరువాత నొకసారి బొంబాయి గవర్నమెంటు సెక్రెటరీతో ప్రసంగించుచు, సత్యాగ్రహమును గురించి స్పష్టము తెలియపఱచెను. పాఠకుల నిమిత్తము వారి సంభాషణ భాగము నీక్రింద బొందుపఱచితిని:—

"వీరమగామును గుఱించి బొంబాయి సర్కారుతో నేను మాటలాడునప్పుడు "బగస్రాలో మీరొనగిన ఉపన్యాసపు నకలు నాకడనున్నది. మీరు దానిని సత్యాగ్రహమంటిరి. అది సరికాదు" అనిరి. మఱియు:

'ఇది బెదరించుటకాదా? ఇంత శక్తిగల ప్రభుత్వము బెదరింపులకు లోబడునా?' అనిరి.

నేనిటులంటిని:

'ఇది బెదిరింపుకాదు. ఇది ప్రజలకు ప్రబోధము కలిగించు నుపాయము. లోకుల దుఃఖములు దూరముచేయుటకు దగిన ఉపాయముల నన్నిటిని చెప్పుట నా ధర్మము. స్వాతంత్ర్యము గోరువారు తమ తమ యుపాయముల నన్నిటిని, ఎఱిగియుండవలెను. సామాన్యముగా ఉపాయములన్నియు హింసాత్మకములు. సత్యాగ్రహమే అహింసాత్మకమగు శస్త్రము. దాని యుపయోగము, దాని మేరలను చెప్పుట అనగా దాని ప్రయోగోప సంహారములు చెప్పుట నాధర్మము.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ఇంగ్లీషు సర్కారువారు మహాశక్తి గలవారనుటలో సందియమేమియు లేదు. కాని సత్యాగ్రహముకూడ అస్త్రములన్నిటిలో దొడ్డదగు బ్రహ్మాస్త్ర మనుటలో సందియమేమియు లేదు."

(శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారి ఆంధ్రానువాదము
"ఆత్మకథ" నుండి)

తొలుత బ్రిటీషువారికీ సత్యాగ్రహమహాత్మ్య మెఱుక పడలేదు. దాని అంతరార్థముగాని, విధానముగాని నేటివఱకర్థముకాలేదని ఘంటాపథముగ చెప్పవచ్చును. దాని ప్రయోగమువలన, వారికి కలిగిన యొత్తిడివలన నెట్టి శక్తివంతమైనదో మాత్రము గ్రహించగలిగినారు. మహాత్ముని సిద్ధాంతము ప్రకార మాలోచించిన హృదయపరివర్తనము కలుగుచున్నందుననే వారు భారతీయులయెడ తాము చూపుచున్న దౌర్జన్యవిధానమును గుర్తెరుగజాలినారని గ్రహింప వీలగును. ఇంకను హృదయపరివర్తనము పూర్తిగా కలుగలేదు. ఆ పరివర్తనము పరిపక్వదశకు వచ్చినప్పుడే వారికి, భారతీయులకు స్థిర సామరస్యము నెలకొనబడును. అట్లు షుమారు ౨౦ సంవత్సరములు గతించినను కాకుండుటకు మహాత్మునియందుగాని, ఆయన సూచించిన సత్యాగ్రహ విధానమునందుగాని దోష మారోపించుట తెలివితక్కువతనము. దాని నాచరణలో బెట్టు ప్రజల హృదయ దౌర్బల్యమే ముఖ్యకారణము. ఎక్కువకాలము, సక్రమ పద్ధతుల మీద, అహింసాత్మక సత్యాగ్రహ సమరమును జరుపుటకు వారికి శక్తి చాలకపోయినది. ప్రజల హృదయ దౌర్బల్యమే

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

సత్యాగ్రహ సమరవిరమణమునకు కారణమైనది. హృదయ దౌర్బల్యము కలిగినవారికే సిద్ధాంతమును ఆచరణలో పెట్టగల శక్తిసామర్థ్యములుండవు. అశక్తి కారణముగా విధానమునందు విశ్వాసము తగ్గిపోవును. విశ్వాసము లేనప్పు డెంత మహిమగల సిద్ధాంతమైనను ఆచరణయోగ్యము కాజాలదు.

కొంతమంది రాజకీయ నాయకులు మహాత్ముడు మతమునకు, రాజకీయములకు లంకెపెట్టుచున్నాడనియు, మత విషయములు ప్రత్యేకముగా, రాజకీయ సమస్యలు ప్రత్యేకముగా పరిష్కారమొనర్పనంతవఱకు స్వరాజ్యము రాదనియు నాక్షేపించుచున్నారు. మహాత్ముని విధానముయొక్క అంతరార్థమునే వారు గ్రహింపలేదనవచ్చును. పైన వివులపఱచినట్లు మతసంబంధమైన దృష్టితోనే మహాత్ముడు రాజకీయ సమస్యా పరిష్కార మొనర్పదలపెట్టినాడు. మతమనగా, ప్రస్తుతము హిందూమహమ్మదీయులు పరస్పరము వాదించుకొని, సామరస్యము కుదురనియెడల పోట్లాడుకొని, తమ తమ మత ప్రాముఖ్యతను గుఱించి యుపన్యసించు సారాంశము కాదు. ఈమతము కలహములకు దారినిదీయును. మహాత్ముని మతము సనాతనము, అనాదీయము. డాక్టరు జాన్ హేనెస్ హెూమ్సు ఏమని చెప్పినాడో చూచారా!

* "శాంతియుత ప్రతిఘటన నొనర్పు తక్కినవారివలె గాంధియును మతగురువుగా పరిగణింపబడును. ఆయనకు గల

---

* "What we have here in the case of Gandhi, as always in the case of non-resistant, is a religious

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

కీర్తి ప్రతిష్టలు ప్రత్యేకముగా నొక ప్రదేశమునకుగాని, జాతికినిగాని కాక, విశ్వమునంతకును సంబంధించియున్నవి. ఆత్మైక్య సంధాన తత్పరుడై, అంతర్వాణి ప్రబోధ స్వీకారమొనర్చుచుండును. ఈ విశాల విశ్వమునం దాయన ధరాధిపతులతోను, వారి ప్రధానమంత్రులతోను గాక సర్వకాల సర్వావస్థలయందు ఈశ్వరునితోను, ఆత్మతోను సన్నిహిత సంబంధము కలిగియుండును. స్వజాతీయులనుగాని, తక్కిన ప్రజలనుగాని రాజకీయ సంబంధమైన చిక్కులనుండి విముక్తులను గావించుటయే కాక, మానవజాతి కంతటికి ఆత్మసంబంధమును కలిగించుటకొఱకే ఆయన ముఖ్యముగా ప్రయత్నించుచున్నాడు."

కనుక విశ్వకల్యాణ సంధానమే మహాత్ముని మత సిద్ధాంతము.

సత్యాగ్రహ సమరవిధానముతప్ప ప్రస్తుత నిస్సహాయ స్థితిలో భారత దేశము స్వాతంత్ర్యము ననుభవించుటకు వేఱు మార్గము కలదా? ఆచరణలో నున్నదానిని పరిహాసాస్పద మొనర్చుట ప్రతివానికి చులకనయే. కాని క్రొత్తదానిని సూచించుటమాత్ర మసాధ్యము. సంపూర్ణ స్వాతంత్ర్యము

---

leader a man not of local, or national, but of universal significance. It is in the realm of the spirit that Gandhi "lives and moves and has his being." That is not primarily with Kings and premiers, but with God and the soul of man, that he does business. Above and beyond the political liberation of his own or any other people, he seeks the spiritual redemption of mankind."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

లభించినతరువాత ఆయుధనిర్మాణ మొనర్చుకొనవచ్చును. ఆధునిక మహత్తర మారణ యంత్రబలసంపన్నులగు ఆంగ్లేయులతో, నిరాయుధులై నిస్సహాయస్థితియందున్న భారతీయులు పోరాడి యెట్లు కృతకృత్యులు కాగలరు? "వజ్రం వజ్రేన భిన్నయతి" యనునట్లు సమానబలముగలవారే యొండొరులతో డీకొనసాధ్యమగును. బలహీనుడు బలహీనునితోగాక బలవంతునితో కయ్యమునకు సిద్ధపడునా? వీలుండదు. ఐన నేడు మనము నిరాయుధులమై బలవంతులగు పాశ్చాత్యులతో పోరాడుచున్నాము. ఆయుధసంపత్తియందు వారు మనకన్న వేయిరెట్లు శ్రేష్ఠులు. ఆధునిక మారణ యంత్రములే కాదు. చివరకు పామును జంపుటకు పనికివచ్చే కఱ్ఱకూడ మన చేతులలో నుంచుకొనుటకు వీలులేదు. మన నిస్సహాయస్థితిని జూచియే మహాత్ముడహింసాశస్త్ర విద్యను గఱపినాడు. ఈ అస్త్రమును ప్రయోగించుటకు ముందు "సత్య" మంత్రోచ్చారణ మొనర్ప నియమించినాడు. అప్పుడా యస్త్రము మంత్రపూతమై అమోఘముగా పనిచేయును. ఆత్మశక్తి విశ్వాసము గలవారలకే యీ అస్త్రప్రయోగ మెఱుక బడును. ఈ అస్త్రప్రభావము వర్ణనాతీతము. కేవల మాత్మ విశ్వాసము గలవారిచే ప్రయోగింపబడినప్పుడు, దీని కెదురు నిల్చునది వేఱొండు లేదు. ఆత్మశక్తిని ఉపయోగించుటయే యీ అస్త్రప్రయోగము.

అవతారపురుషుడు గనుక మహాత్ముడీ యాత్మశక్తి వలన పాశ్చాత్యుల హృదయములందు పరివర్తనము గలుగ జేసి స్వాతంత్ర్య సంపాదనకు సంకల్పించుకొనినాడు. విశ్వాము

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

నందే వస్తువు చేతగాని నశింపబడనట్టి ఆత్మపైన నాధారపడి పోరాడునప్పుడు శస్త్రభయ మెట్లుండును? ఆత్మశక్తిని బుర్కస్క రించుకొని పోరాడునప్పుడు, పోరాటము దౌర్జన్యయుతముగాను, రహితముగాను ఉండవచ్చును. దౌర్జన్యము వలన నిరాయుధులు పరాజయ మొందెదరు. దౌర్జన్యరాహిత్య పద్ధతి వలన, ఆత్మవిశ్వాసము ద్విగుణీకృతమగును. ప్రతీకార రూపమున దౌర్జన్య మొనర్పకుండుటయే అహింస. అహింసయన మామూలుగా చెప్పుకొనునట్లు ప్రాణిని హింసింపకుండుటయని మాత్రమేకాదు, ఎంతటి దౌర్జన్యమునైన సహించి, పట్టుదలతో ప్రతిపక్షిని ప్రతిఘటించుట.

సత్యాగ్రహి లక్షణములు.

సత్యాగ్రహ మొనర్చుటకెట్టి హృదయపరివర్తనము కలుగవలెను? ఆత్మశక్తిమీద సంపూర్ణముగ నాధారపడి, సత్యాన్యాయ క్రమశిక్షలయం దత్యంత విశ్వాసముకలిగి, వాటిని నిత్యజీవితము నందాచరణలో నుంచవలెను. ఆ తరువాతనే సత్యాగ్రహతత్వము గ్రాహ్యమగును. సత్యాగ్రహ విధానము, బలహీను లవలంబించునది కాదు. అది యెదిరింపగల ధైర్యసాహసములు కలవాడే, శరీరబలమును వదలి, నశించనట్టి ఆత్మశక్తిమీద నాధారపడువా డవలంబించునట్టిది. భౌతికదృష్టితో పరికించినను హింసాత్మక సత్యాగ్రహసమర విధానము శాంతముగానే నడుచునట్లు కన్పడును. కాని నైతికదృష్టికది చాలవడిగా, సజీవముగా పరిస్థితుల వాతావరణమును మార్చునట్లు గోచరించును. సహనమును గోల్పో

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

వునట్టి పరిస్థితులు దాపురించినను వాటిని ఆత్మశక్తితో నిగ్ర హించు సామర్థ్యమును కలుగజేసి, శారీరకముగా కలుగు కష్ట పరంపరలను శాంతముతో సహించి త్యాగమొనర్పుట కెంతేని ధైర్యమును సమకూర్చును. దానిద్వారా తొలుత మనలో నున్న దౌర్బల్యమును పోగొట్టుకొని, దౌర్జన్యపద్ధతు లవలం బించుటవలన కలుగు హృదయ దౌర్బల్యమును రూపుమాప వీలగును. కనుక సత్యాగ్రహమన స్వకీయాత్మ పరిశోధన మొనర్చుకొనునట్టిదని యెరుగవలెను. మనమనుభవించు కష్టముల సహాయముతోనే యితరుల హృదయములందు స్వతస్సిద్ధముగా కలిగి, దౌర్జన్యయుతమై మరుగుపడిన కరుణా భావమును రేకెత్తించి వారికి తెలియజేయుటయే సత్యా గ్రహసిద్ధాంత ప్రధానసూత్రము. మనలో ఏకారణముననగాని మరుగుపడియున్న ఆత్మశక్తిని సంపూర్ణముగా వికసింపజేసి, ప్రతికక్షుల హృదయములందు పరివర్తనము కలిగించి, వారికి తమ ప్రవర్తనా దుర్గుణములను గోచరింపజేయుటయే తత్సి ద్ధాంతమూలార్థము. పశుబల మెప్పుడాత్మబలము నెదిరింప సాధానము కాజాలదు. ఇది చరిత్రప్రసిద్ధమగు విషయము. ఒక యుద్ధము మరియొకయుద్ధమునకు దారితీయును. దౌర్జన్య పద్ధతుల ననుసరించియే యొకదేశమితర దేశమును జయింప ప్రయత్నించిన నది విజయకారణ రహస్యమును విస్మరించుట యగును.

అహింసనుగురించి రిచర్డు గ్రిగ్గుగారే యభిప్రాయము నొసగిరో ఇచ్చట బొందుపరచెదరు:—

"స్త్రీకమ అహింసాసమరము సర్వమానవ సంఘీభావ

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

మును ప్రదర్శించును. కాబట్టి ప్రేక్షకుల హృదయములందు దృశ్యనాటకమువలె శత్రువునందది మానసిక పరివర్తనమును కలిగించును.

"ఈ ప్రదర్శనమునందహింసా సమరవిధానాశయములు తచ్ఛక్తివివరణము, ప్రత్యర్థివర్గమునందు పరస్పర మానవ సంబంధ బాంధవ్యముల నెరుగుటకు, హృదయరహస్యముల నవగాహన మొనర్చుకొనుటకు, పరస్పరభావ సమన్వసహిత హృదయైక్యసంధాన మొనగూర్చుటకు వీలగుగొప్ప పరివర్తన మొకటి గోచరమగును.

"ఈవిధానముద్వారా ఆత్మశక్తివివరణము, అసామాన్య క్లిష్టపరిస్థితులను విజయవంతముగ నెదుర్కొను సామర్థ్యము బహిర్గతమగును.

"అహింసా సమరమునందు వీరలక్షణ ధైర్యసాహస సహన క్రమశిక్షణముల ప్రదర్శనోపయోగమేగాక, నైతిక పరిణామాంతర్గత సైనికవిధాన నిరూపణము బహిరంగమగుట యు, ఆత్మశక్తితో సమన్వయపరచుటకు వీలగునంత సైనికశిక్షణయు నుపయోగింపబడును.

"సైనికులొక మానవత్వమునే లెస్సగా నెరుగుదురు. కాని సత్యాగ్రహయోధులకంతకన్న నెక్కువగా తెలియును. మానవుల ఆశయములు ఫలించుటకు, తీవ్రపోరాటముల నంతమొందించుటకు, గత సంగ్రామము తోడ్పడినచో ఈ క్రొత్తపద్ధతి (అహింసాసమరము) పైవిషయములను సాధించుటలో మహత్తరసాధనమగును.

మరియు:

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

* "భయము, జుగుప్సలకన్న జీవితముయొక్క క్రమ విధానము, విలువ నేమనుష్యు డెక్కువగా వాంఛించుట నిజమగుచో, జీవితమునందా రెంటిని సమకూర్చుపద్ధతికి అహింసావిధానము వెన్నెముకవంటిదగును."

భారతదేశమీ అహింసాశస్త్రబలమున నాంగ్లప్రభుత్వమును ప్రతిఘటింపక, దౌర్జన్యపద్ధతులతో డీకొనిన నింతకు ముందెన్నడో నిష్కారణముగా నలగద్రొక్కబడియుండెడిది. దౌర్జన్య మిరుతెగలయందుండిన అందులో నొకటి నశించుట రెండవది గెలుచుట జరిగినతీరును. ఎదుటివాడు దౌర్జన్యమును బూనినచో, ఎట్టిబలవంతుడైన నపజయిత్వమునకు దిగడు. కానిచో కష్టాలపాలొనరించును. కష్టములందు సైతము చలింపకుండ, స్థిరసంకల్పముకలిగి పట్టుదలతో ఆశయములను సఫలమొనర్చుకొన బ్రయత్నించువారివలన, మహాబలవంతుడైనను చీకాకుజెందకతప్పదు. ఒక్కచేతితో చప్పట్లు కొట్టగలమా? అట్లనే ప్రతిపక్షులు దౌర్జన్యపద్ధతుల నవలంబించిన మనము వారల ననుసరింపకూడదు. ఆత్మవికాసమునొంది, అహింసాత్మకసమరము జరుపవలెను. ఆయుధములులేకపోతే పోవచ్చు, కాని తిరస్కరింపకూడదా? అని ప్రశ్న. తిరస్కారమే కలహకారణము. ఎదురు తిరగ

---

* "If it be true that man's desire for order and significance in his life are stronger than fear and hate, the only programme which can produce order and significance to life will have non-violence as tisbackbone."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

గలము, అందరముకలసి దౌర్జన్యపద్ధతులతో కొంత గందర గోళము సలుపగలమేమో? కాని దాన నేమిలాభము? హింసవలననే ప్రతికక్షులుకనలి, నానాబాధలు పెట్టుటకు సంసిద్ధులౌదురు. కాన అహింస, దౌర్జన్యరాహిత్యవిధానమే నిస్సహాయస్థితిలోనున్న జాతికి శరణ్యమని చెప్పకతప్పదు.

దౌర్జన్యము నుపయోగించి, ప్రపంచజాతులలో నేదైన, స్వాతంత్ర్యమునకుగాని, రాజ్యవిస్తీర్ణమునకుగాని, అధికార ప్రాబల్యసంపాదనకుగాని గడంగిన మహాత్ముడు హర్షించడు. సౌమ్యపద్ధతులతో కార్యసాఫల్య మొనర్చు కొనవలెననియే ఆయన యభిమతము.

అపకారమొనర్చినను దుష్ప్రవర్తనకలిగి, దౌర్జన్య మొనర్చినను ఇతరులకు కష్టకాలములో తప్పక సానుభూతి జూపవలెననియు, స్వాతంత్ర్యమున్నపక్షమున సహాయ మొసగవలెననియు ఆయనవాదము. ఉదాహరణము. జన రలు డయరొకసారి జబ్బుపడినప్పుడాయనయందు దయా స్వభావముకలవాడై మహాత్ముడు తనకు చేతనైనంతసహాయ మొనరింతునని యీక్రిందివిధముగా వాకొనినాడు.

* "నేనతనిఅధికారమును గుర్తించను. అతని ఆజ్ఞలను మన్నింపను. కాని జ్వరపీడితుడగుచో సత్వరమే అతనిజేరి ఆరోగ్యము కుదురునంతవరకు నుపచారము సలిపెదను.

---

* "I cannot recognise his authority or obey his orders. But if he fell sick of a fever, I would hasten to his bed-side and nurse him back to health."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ఇదేరీతి ఏసుక్రీస్తు తనను బాధించువారికొరకు భగవంతు నెట్లు ప్రార్థించినాడు?

*"తండ్రీ! వారిని క్షమింపుము. తామేమిచేయు చున్నారో ఎరుగకుండిరి."

"అపకారికి నుపకారము, నెపమెన్నక సేయువాడు నేర్పరిసుమతీ!" అనే రకపుమనిషి. కష్టకాలమునందాదు కొనినవాని మేలెవరును మరువజాలరని మనమెరిగిన దేకదా!

రాజకీయరంగమునందు మహాత్ముడప్రతిహత ప్రతిభావంతుడై తనరారుచున్నాడనుట నిర్వివాదాంశము. హృదయదౌర్బల్యమువలన సంశయాత్ముడైన విజయునికి శ్రీకృష్ణుడు రణరంగమునందు విశిష్టధర్మమును బోధించినాడు. నేడు మనకన్నివిధములుగ విముక్తిలభించుటకు, దాన నింతవరకు దిగమింగుకొనుచున్న విషాదమును బారద్రోలుటకు, మహాత్ముడు సత్యాహింసల విశిష్టధర్మము నుపదేశించినాడు. విషాదయోగమున కర్తవ్యతా మూఢులగు ప్రజల నుద్ధరించు వాడే యవతారపురుషుడని వేరుగా చెప్పవలెనా?

---

* "Father! forgive them, they know not what they do."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ఏడవ ప్రకరణము.

నేటి ఆర్థిక పరిస్థితులు.

చేతి పరిశ్రమల నభివృద్ధిపఱచుట, దేశభాషా ప్రాధాన్యత నెఱిగి వర్తించుట, మతకలహములను రూపుమాపి వివిధమతస్థులు సామరస్య భావమున మెలగుట, వర్ణసంకర భయమున హరిజనుల నంటరానివారిగా జూచి యవస్థల పాలు చేయకుండనుండుట, వృత్తివిద్యలను బోధించి జీవనోపాయమును కలిగించుట మొదలగునవి మహాత్ముడు బోధించుచున్నాడు. ఈ విషయములం దెంతయో గూఢార్థము కలదు. మనము హృదయదౌర్బల్యమువలన నేవిషయమును గ్రహించలేని దౌర్భాగ్యస్థితిలో నున్నాము.

చేతి పరిశ్రమల నొనర్చిన నెంతయో దేశాభివృద్ధి కాగలదు. దేశసౌభాగ్యము రానురాను హీనస్థితికి వచ్చుచున్నది. బలవంతులు ధనవంతులైనారు. వారివలన బీడింపబడి సామాన్యులు దారిద్ర్య మనుభవించుచున్నారు. సృష్టిలో ధనవంతులు, బీదలనే తారతమ్యము లేకపోయినను, భారతమాతకు తన సంతానమునం దట్టి తారతమ్యము కలుగవలెనని యిష్టము లేకపోయినను, నేడు జాతియంతయు కలిమి లేముల విచిత్ర పరిణామమునందవస్థలపాలయినది. భాగ్యవంతులు సామాన్యస్థితిపరులు, బీదవారు అని మూడుతరగతులుగా మనము విభజింపబడినాము. ఈ మూడు తరగతులను జెందినవారలలో హారికే పరస్పర సంబంధ బాం

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ధవ్యములు లేవు. చంచలదృగాంచలముతో చిన్నమ్మ యెవరి భుజస్కంధములమీద నధిష్టించునో వారు గొప్పవారు. ఇక పెద్దమ్మ ప్రియులు చిన్నవారు. ఈ తారతమ్య మేనాడంత రించునో, ఏనాడు ప్రతివానికి కూటికి, గుడ్డకు లోపము కలుగ కుండ నుండునో, ఆనాడే మన దేశము సుభిక్షమౌను. న్యాయముగా మాట్లాడితే బీదవారే పై రెండుతరగతులవారికి తమశక్తిని యావత్తు ధారపోస్తారు. జరుగక అట్లా చేసేది నిజమే. కాని అంతమాత్రమున వారు బానిసలుగా, అస్పృశ్యులుగా నుంచుట, పరిగణించుట మానవధర్మమునకు విరుద్ధము. ప్రతివస్తువు, ప్రతిపని, కర్మాగారములలో యంత్ర సహాయమున దయారు చేయుట ప్రారంభించినతరువాత క్రమశః దేశమునందు చేతి పరిశ్రమలతో అవసరము లేకుండా పోయినది. దాన గులవృత్తులు నిరర్ధకము లైనవి. పనిలేనందున కూలిచేసికొనువారికి డబ్బు దొఱుకుట లేదు. అన్నాతురులై యమాయకప్రజ లల్లాడుచుండిరి. వారి మొరాలకించే వారెవరులేరు. ఎంతసేపు పెద్దపెద్ద భవనములలో నివసిస్తూ, తమ హెూదాకు, సాటి అందానికి సరిపోవునట్లు వస్తువుల నేర్పఱుస్తూ, "ఫాషనబుల్" నుండుటకు లెక్కలేనంత డబ్బు ఖర్చుపెట్టుతూ, భోగలాలసులవడమేతప్ప ధనవంతులు, అన్నము లేక మాడిపోతున్న బీదల కేమాత్రము సహాయము చేయకుండా ఉపేక్షించుచున్నారు. కూలినాలి చేసికొనినా పూటకు మగవానికి నాలుగణాలూ, ఆడదానికి మూడణాలూ, పండ్రెండేండ్లు దాటిన పిల్లవానికి రెండణాలకంటె ఎక్కువ గిట్టదు. బహుళ కుటుంబీకునికి యీ కూలి ఏమాత్రము

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

చాలదు. ఇవ్వడము తక్కువేమైనా చాకిరి చేయించుకొనుటకు హద్దుపద్దులు లేకుండాపోయినవి. ఇక వీరి గతేమిటి? వారి వృత్తులు వారికి సక్రమముగా సాగుతుంటే జీవితము లోపము లేకుండానే జరిగిపోయేది. ఇతరులమీద నాధారపడవలసిన అవసరముండేదికాదు. అబ్బా! నిరుపేదల దుస్థితి నేచిత్ర కారుడు చిత్రించలేడు, కవి వర్ణించలేడు, లేఖకుడు లిఖించ లేడు, ఉపన్యాసకుడు బోధించలేడు. అది వర్ణనాతీతము. వారల గోడును, దుర్భరావేదనయును పరమాత్మునికే యెఱుక. కూలియైన నందఱకు దొఱకునా? లేదు. అవసర మునుబట్టి ఉత్పత్తియుండును. ఉత్పత్తినిబట్టి కూలియుండును. ఇక ఆస్తిలేక, మాసవేతనములేక, కూలిలేక, సర్వశూన్య మైతే బిదవారలెట్లా బ్రతికేది? ఈ సమస్యే మహాత్ముని హృదయాందోళనకు ముఖ్యకారణమైనది.

కర్మాగారములు-వాటివలన గలుగు నష్టములు.

రానురాను ఫాక్టరీలు, కర్మాగార యంత్రములు వృద్ధిగాజొచ్చినవి. వాటిలో తయారయే వస్తువులు కంటి కింపుగా, నాజూకుగా కనపడును. హృదయమే పూర్తిగా నాగరికతా మయమైనప్పు డిక బాహ్యపరికరముల సంగతి ప్రత్యేకముగా చెప్పవలెనా? భారతీయులకు సీమ సరకుల మీద మోజు దినదినాభివృద్ధి కాదొడంగినది. వేలకువేలు ఖర్చుపెట్టి వాటినే తెప్పించుకొని వాడుట ప్రారంభించిరి. పాశ్చాత్య నాగరికతానుకరణమువలన భారతీయుల యావ సరము లెక్కువైనవి. వాటికొఱకు కొంతయో పైకము ఖర్చు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

కాబడుచుండెను. స్వావసరముల యెడ బుద్ధి మరలినవారికి లోభత్వము హెచ్చగును. లోభత్వము మూలాన స్వార్థ మేర్పడును. స్వార్థపరత్వమే నాశనమునకు దారి తీయును. స్వార్థపరులకు దయాదాక్షిణ్యములు శూన్యము. వారి హృద యములలో మార్దవముండదు. కనుకనే నవనాగరికులు, ధన వంతులు, స్వార్థపరులై, తినుట కన్నమేని లేక మాడిపోవు బీదల దేసఁ గన్నెత్తియైన జూడరు. గ్రీష్మఋతువునం దుర్నిరీక్ష్య ప్రతిభావంతుడై ప్రకాశించుసూర్యుని జూడ శక్యమగునేమోకాని, స్వార్థపరత్వమున మెలగువానిని జూచుట సాధ్యముకాదు. దేశమా దారిద్ర్యస్థితిలోనున్నది, ఉన్న ధన వంతులా స్వార్థపరులైరి. బీదలను లెక్కింతమా కోటాన కోట్లు. వారి స్థితియా గర్భనిర్భేదకము. ఇక నేది దారి? బీదల యాక్రందనము వినువారెవరు? వారి యాకటి చిచ్చును బోకార్చువారెవరు? ఏమిటా? యని మహాత్ము డాందోళన మొందసాగెను.

+ "ఏలాటి లోటు లేకుండ తరతరములనుంచి వంశాను గతముగ నేర్చుకొని కళాప్రావీణ్యమును గడించిన ప్రజల వృత్తి విద్యయందు జోక్యము కలిగించుకొనిన మనమెక్కువ జవాబుదారి భరించెదము. ముఖ్యముగా గర్హింపదగిన దేమనిన, యంత్రవిధానమును హిందూదేశమునందు ప్రవేశ పెట్టుటయే.

+ జార్జిబర్డుఉడ్డు మహాశయుడు గ్రామజీవితమునుగురించి, ౧౮౮౦ లో వ్రాసిన "The Industrial arts of India" అను పుస్తక ములో నిట్లు వర్ణించినాడు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

"యంత్రవిధానమును ప్రవేశపెట్టినచో హిందూదేశము నందు సాంఘిక నైతికారిష్టము లినుమడించును. మాంచెస్టరు, ప్రెసిడెన్సీ మల్లుల అసాధారణమగు పోటీతో రాకపోయినను, ప్రస్తుతము కులవృత్తులు దేశమంతట నిర్విఘ్నముగా సాగు చున్నవి. ప్రతి గ్రామమునందు కులవృత్తులన్నియు ఆచరణ యందుండుట కనిపించును.

"గ్రామమునకు వెలుపల ఎత్తైన ప్రదేశమునందు కుమ్మరి మెత్తటి బంకమట్టిని హస్తచాలనమున ఆరె త్రిప్పుచు తయారు చేయుచుండును.

"ఇంటి వెనుక భాగములందు, ఇద్దరుముగ్గురు (మనుష్యులు) రెండు ఎకేషియా చెట్లకు పడుగును కట్టి రకరకముల (నీలము, బంగారువన్నె, ఎఱుపు) రంగుల నద్దుచుందురు. ఆ పడుగుల మీద మధ్యమధ్య చెట్లనుండి పూలురాలి వింత సోయగమును కలిగించుచుండును. వీధియందు కమ్మరులు, కంచరులు వస్తు సామాగ్రి తయారుచేయునప్పటి సమ్మెట శబ్దము వినబడును. భాగ్యవంతుని యింటిముందర వరాండాలో కంసాలులు వెండిబంగారు నగిషీ పనులు నాజూకుగా, కుదిరికగా చేయు చుందురు.

"సాయంత్రము మూడు నాలుగు గంటలవేళ రెండు మూడు బిందెలను నేర్పుతో నిల్పుకొని నీళ్ళకొఱకు గుంపు లుగా మందగమనముతో వెళ్లివచ్చే స్త్రీల వరుసలు మరింత శోభను గూర్చుచుండును. ఆ దృశ్యమునుచూచి ఆనందింప వలసినదేగాని చెప్పుటకువీలుకాదు. కొంతసేపటికి రోజంతయు కష్టపడి పనిచేసిన కర్షకులు పొలములనుండి దుక్కటెద్దులను

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

మేలుకొలుపు లాలించుకొని వచ్చుచుందురు. ఆతరువాత మగ్గములచప్పుడు వినబడదు. కమ్మరి, కంచరివాండ్ల సమ్మెట శబ్దము వినబడదు. వీధి యరుగులమీద పెద్దలు కూర్చొని మాట్లాడుకొను చుందురు. చీకటి బడుతున్నప్పుడు ప్రతియింటిలో వెలిగింప బడిన దీపాల వెలుతురు వీధిలోనికి కనబడుచుండును. ప్రతి చోట విందు భోజనములు, సంగీత గోష్టి జరుగుచుండును. పొద్దుపోయినతరువాత రామాయణమునుండియో, మహా భారతమునుండియో కీర్తనలు పాడుకొనుట వినగలుగుదుము. తిరిగి మరుసటి దినము ప్రాంచి పనులు పూర్తి కాగానే, యథా ప్రకారముగ మామూలు పనులన్నియు జరుగుచుండును.”

దీనినిబట్టి గ్రామజీవిత మెట్లుండునో తెలిసికొనవీల గును. నిజముగా గ్రామాలలో జరుగునవిలన్నియు చక్కగా వర్ణింపబడినవి. గ్రామస్థులు చేతినిండా పని, కడుపునిండా తిండి కలిగి ఆరోగ్యవంతులుగా నుండిరి. ఉత్తమాశయముల మీద, సక్రమవిధానము మీద, నియమింపబడిన సంఘ మర్యాద కనుగుణ్యముగ నడుచుకొనుచు, ప్రజలందరు సుఖ ముగా నుండిరి. దురదృష్టవశాత్తు, యీ కష్టజీవుల, యీ ధన్యాత్ముల, యీ అల్పసంతోషుల వృత్తులు నిష్ప్రయోజన మొనర్పబడినవి. యంత్రములు నడుపు వారికి హృదయ ముండదు. కులవృత్తులమీద నాధారపడు పేదవారలకు పని లేకుండ చేసిన నెంత అల్లాడెదరో వీ రాలోచింపరు. వారికి ధనసంపాదనమే ముఖ్యము. ధనవంతులే బలవంతులు. ఈ ధన వంతులు వేలమంది కూటికి గుడ్డకు లేక మలమల మాడు చుండ తమ మూలధనమును వృద్ధిచేసికొనుచుందురు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

వస్త్ర యంత్ర నిర్మాణమువలన దేశపు పనిముట్లు మూలబడినవి. యంత్రములద్వారా తయారు కాబడు వస్తువులకు మానవయత్న మంతగా అవసరము లేదు. వాటిని నడుపుటకుమాత్రమే కూలివాండ్లవసరము. కొద్దికాలములో నాజూకుగా, తయారుచేయుటకు యంత్రములుండగా రాట్న మగ్గము లెందుకు? దేశపరికరములు పనికిరానప్పుడు, నాటి మీద నాధారపడువారి కిక జీవనోపాధి యేది? మన దేశములో తిరిగి దేశపు పనిముట్ల నుపయోగించుచున్నచో, ఆ వృత్తిగలవారు బాగుపడగలరని మహాత్ముడు ఖద్దరు ధరింపవలెనని సూచించెను. తకిలీమీద నూలును తీసి, రాట్నము మీద దానిని వడకి, మగ్గముమీద తయారుచేసే బట్టలనే దేశములో ప్రతివాడు ధరింపవలెనని చెప్పెను. ప్రతివాడు ఖద్దరునే ధరించినచో ఇక దాని ఉత్పత్తి కెంతయో అవసరముండును. సమృద్ధిగా దేశములో పండుచున్న ప్రత్తిని ఇతర దేశములకు రవాణా చేసే యవసరముండదు. చేతినిండ బనిదొరకినచో, వృత్తివారెందఱో బాగుపడెదరు. అందుకనే మహాత్ముని సిద్ధాంతములలో ఖద్దరు ధారణమునకు ప్రాముఖ్యత నొసగబడినది. స్వదేశములో తయారుచేయబడిన వస్త్రముల నుపయోగించుకొనుచున్నప్పు డిక విదేశవస్త్రములతో నేమియవసరము? ప్రతియేడు విదేశముల కేగుచున్న కోట్లకొద్ది రూపాయీలు మన దేశములోనే ఉండును. ఆ పెద్ద మొత్తములో కొంత కూలి క్రింద బీదల కబ్బును. దాన వారు సుఖింతురు. బంగారు మేడలు కట్టడానికి ధనవంతులకు వీలయినట్లు వీలు కాకపోయినా కడుపునిండా తినటానికి లోటు కలు

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

గదు. స్వదేశములో తయారయే వస్తువులనే కొనవలెననే స్థిరసంకల్పముతో భారతీయులందఱు నిశ్చయించుకొనినచో దేశమెంత సుభిక్షము కాగలదు? ఆనాడు మనకీ గర్భనిర్భేదకమైన ఆక్రందన ధ్వని వినబడునా ? దుర్భర దారిద్ర్యము దేశములో తాండవించునా ? కులవృత్తు లిప్పటివలె మూలబడి పోవునా ? ప్రజలందరు సమానస్థితిపరులగుట సంభవింపకపోయినను, శుష్కదారిద్ర్య మనుభవించువారైన నిప్పటి హీనస్థితినుండి దాటుకొని కడుపునిండా తినుటకు శక్తిగలవారగుదురు.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ఎనిమిదవ ప్రకరణము.

చేతి పరిశ్రమలు - పునరుద్ధరణ.

ఈ విషమ పరిస్థితులను చక్కగా నాలోచించియే మహాత్ముడు చేతి పరిశ్రమలను పునరుద్ధరింప దలచినాడు. అవి తిరిగి సాగుతుంటే బీదవారలకు కడుపునిండా తిండి ఉంటుంది. మన డబ్బు దేశములోనే ఉంటుంది. కష్టపడకుండా యంత్రసహాయమున తయారుచేసి లక్షలాది సంపాయిస్తున్న వానికి మన డబ్బు చేరుటకన్న మన దేశములోనే, తోడి సోదరులే యనుభవించుట ముఖ్యము కాదా? కొద్దికొద్దిగా మూలపడిన పరికరములు వాడుకలోనికి వచ్చినవేకాని, అందరు కలసి పనిచేయనందున దేశీయవృత్తులు పూర్తిగా చక్కబడ లేదు. ఒక్క మహాత్ముడు, ఆయన యనుచరుల ప్రబోధానుసరణ లున్న నేమిలాభము? అందరి సహాయ ముండితీరవలెను.

ఖద్దరు.

౧౯౨౪ లో బెల్గాంలో మహాత్ముని యాధిపత్యము క్రింద జరిగిన అఖిలభారత కాంగ్రెసు మహాసభలోన నామో దింపబడినట్లు కాంగ్రెసు సభ్యులైనా సంవత్సరముచందా నాలుగణాలు చెల్లించుటకు బదులు, ప్రతినెల ౨౦౦౦ అడుగుల ఖద్దరును తయారుచేసి పంపించుట జరుగుతుంటుంటే యెంత బాగుండేది? కాని దురదృష్టవశాత్తు అట్లా తటస్థపడ లేదు. ముఖ్యముగా కులవృత్తులమీద నాధారపడు గ్రామ

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

స్థుల స్థితి బాగుపడేటందుకే ఖద్దరుకు బహుళ వ్యాప్తి కలుగ వలెనని మహాత్ముడు బోధించినాడు. అంతేకాని శాస్త్రవిజ్ఞాన సహాయమున కనిపెట్టబడిన యంత్రములు పనికిరావనిగాని, యుపయోగింపకూడదని గాని కాదు. బెల్గాంలో యీ సంగతిని మహాత్ముడే స్పష్టపఱచినాడు. ఐనా దినదినాభివృద్ధి నందుచున్న యీ కర్మాగార యంత్రోత్పత్తి మూలమున చేతి పరిశ్రమలకు కలుగుచున్న హానిని దొలగింప నుంకించెను. ఆయనేమనినాడు:—

* "కొన్నివేలమంది గ్రామస్థులకు ఆకలియను పెనుభూతమునుండి రక్షించి జీవనాధారముగ నుపచరించు నొక చేతి పరిశ్రమను, బుద్ధిపూర్వకముగాను, క్రూరముగాను నాశన మొనర్చుట మహాత్ముడు నిరసించును."

శాస్త్రవిజ్ఞానము వలన కనిపెట్టబడిన యంత్రముల యుత్పత్తికన్న, బీదవారు సుఖముగా జీవించుటయే ఆయనకు ముఖ్యము. ఎందుకు కాదు? జీవనాధారమయిన పరిశ్రమలు నిరర్థక మొనర్పబడినప్పుడు, అందువలన తినడానికి కూడు లేకపోయినప్పుడీ మారణయంత్ర విజృంభణ మెందుకు? ఈ యంత్రనిర్మాణ కౌశల్యమునం దారితేరిన పాశ్చాత్యులలో శాంతి, సంతృప్తి, ఆత్మవివేకములు నేడు కనిపించునా? ముఖ్యముగా ఆధ్యాత్మిక తత్వము వారి కగోచరమైనది.

---

* "But the 'wanton and wicked destruction of one cottage industry of India which kept the wolf from the doors of thousands' was what he resented." (Congress History).

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

పాశ్చాత్యులలో కొంతవఱకు నేటికిని, దయా దాక్షిణ్యభావము, భగవదారాధన, వ్యక్తిస్వాతంత్ర్య గౌరవము కలిగి ప్రవర్తించు జాతియొక ఆంగ్లజాతియే. వారి తరువాత అమెరికా దేశస్థులను జేర్పానవచ్చును. ప్రపంచము నంతను దిగ్భ్రమింగ నెంచి, దౌర్జన్యముతో దండయాత్రలను సలుప కొంతవఱకు వెనుకాడెదరు. వారి దృష్టి శానురాను స్వాతంత్ర్య, జీవిత పరిణామాభివృద్ధియెడ ప్రసారింపబడు చున్నది. మహాత్ముడే ఒక ఆంగ్ల మిత్రునిచే ప్రశ్నింపబడి యీవిధంగా ఆంగ్లేయులను గుఱించి అభిప్రాయమొసగినాడు.

* "ప్రపంచజాతు లన్నిటిలోనికి ఆంగ్లజాతియే ఉత్తమమైనది"అని తెలిపినాడు. చరిత్రాంశములు (ముఖ్యముగా నేటివి) పరిశీలించిన యీ అభిప్రాయము సత్యదూరము కాజాలదని స్ఫురించును.

ఐనను కారణము ? శాస్త్ర విజ్ఞానాభివృద్ధికి గడంగి, నూతన యంత్రనిర్మాణ మొనర్చుటయందు కృతకృత్యులగుటకు శ్రాతింబవళ్ళు ప్రయత్నించుటవలననే. అట్టి ప్రయత్నములే క్రమక్రమముగా విపరీత మారణ యంత్రనిర్మాణము రూపమున సఫలమైనది. వాటి నిర్మాణమే ఆయుధబల నేకరణమునకు బురిగొల్పినది. తరువాత నది పరస్పర దేశాభివృద్ధి కుతూహలమునకు దారితీసినది. బలాత్కార విజృంభణము నకు బునాది వేయబడినది. తత్కారణముననే మహా సంగ్రా

* "English race is the finest race on the face of the Earth."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

మము జఱుగుచున్నది. ఇందువలన నేమైన లాభమున్నదా? ఆత్మవిజ్ఞాన మభివృద్ధిపడునా? లోక కళ్యాణము జఱుప బడునా? మానవ శ్రేయస్సునకు కారణమగునా? ఏదీ లేదు. ఐన నిక ప్రయోజనమేమి? సంగతి సందర్భము లాలోచింప కయే మహాత్ముడు యంత్రసహాయమునగాక, రాట్నము మీద నే నూలు వడికి, చేతి మగ్గములపైన నేసినఖద్దరు నే ప్రతి భారతీయుడు ధరింపవలెనని బోధించునా?

పూర్తిగా కాకపోయినా, కొంతవఱకైన ప్రజలలో సంచలనము కలిగినది. కొంతవఱకు దేశీయ పరిశ్రమలు సాగ నారంభించినవి. సంపూర్ణ విజయము కలుగకపోవడానికి కార ణము మహాత్ము డవలంబించి, బోధించిన విధానమునందలి లోపముకాదు. బుద్ధిమంతులమై, సత్యాసత్యములను పరిశీలిం చుకొనలేక, మన మాయన విధానము నాచరణలో పెట్టక పోవడమే ముఖ్య కారణము.

రాట్నము.

అదేమి గ్రహచారమోకాని, దినదినము కాంగ్రెసు గోష్ఠికులలో కొందరు తీవ్రవాదులు తప్పని సరిగా నిత్యము రాట్నముమీద కొంత నూలు వడుకవలెనను నియమమున కంగీకరించక, పై పెచ్చు పరిహాస మొనర్చుచున్నారు. గ్రామములందలి ప్రజల సాంఘికార్థికాభివృద్ధికి దోడ్పడుటకు ఖాదీ పరిశ్రమయే ముఖ్యమని తొలుత సత్యాగ్రహమును నడపిన మొదటిరోజులలో మహాత్ముడు కృతనిశ్చయుడై చాటినప్పు డెందుకు వీరంగీకరించిరో? పోనీ! తరువాత

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

జరిగిన సత్యాగ్రహ సమరములందు రాట్నముమీద తప్పని సరిగా నూలు తీయ నవసరము లేదని మొదట గావింపబడిన నియమము రద్దుపఱుపబడినదా? లేదే! అది మొదటినుండి గలదుగా!! అంధకారములో మసలుచున్న ప్రజలను, వారికి మూగతనమును బోగొట్టి విజ్ఞానమొసగి ఉద్ధరించెడువాడు మహాత్ముడా? తెలివిగాంచిన నేటి ప్రజలలో తమ తీవ్రవాదమును బహిరంగపఱచి, వెనుక జాతీయమహాసభలో ఆమోదింపబడిన నియమములు నిరర్థకములని చాటుచు ప్రచారము సాగించుట వీరి రాచకీయ తంత్రమహాత్మ్యమా? బాగున్నది. సహజముగా తీవ్రవాదియైనను, ప్రస్తుత నిస్సహాయ పరిస్థితులందు మహాత్ముడొక్కడే కార్యభారమును వహించి, దేశమును సక్రమ పథమున నడుప శక్తిగలవాడని గ్రహించి, ఆయనకు విశ్వాసపాత్రుడై, నిర్ణయింపబడిన ప్రకారము నడచుచున్న పండిత జవహరులాలుగారీమధ్య నేమనినారు? చరఖామూలమున దేశమునకు స్వాతంత్ర్యము లభించునని కాదు. కాంగ్రెసు గోష్ఠీకులలో క్రమశిక్షణ సక్రమముగా నుంచుటకది ముఖ్యావసరమని స్పష్టపఱచినాడు. అంతే కాకుండ నేడు దేశములోనున్న తీవ్రవాదు లందరిలో మహాత్ముడు నిశ్చయముగా గొప్ప తీవ్రవాదియనికూడ తెలియబఱచినాడు. తూచా తప్పకుండ ఆయన చెప్పినదానికి సరియగు తర్జుమా కాకపోవునేమోకాని నాకు జ్ఞాపకమున్నంతవఱకు ఈ యభిప్రాయ మాయన వెలిబుచ్చినాడని నా నమ్మకము. హిందూదేశమునందలి యేడు లక్షల గ్రామములలో నివసించు ప్రజలు తప్పకుండ రాట్నముమీద నూలు తీసి యుద్ధ

SADGURU VISHWARADHYA
... SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamwadi Math, Varanasi

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

ములమీాద నేసిన బట్టలనే కట్టునెడల మహాత్మ్మ డెలుగెత్తి చాటినట్లు:-

—† "స్వరాజ్యమునకు చరఖామార్గమును నిర్మించ గలదు"—

తటస్థపడకపోవునా?

డాక్టరు జాన్ హెనెస్ హెూమ్సు ఏమని యభిప్రాయ పడినాడు?

* "ప్రాచ్య ప్రాచీననాగరికత సాంప్రదాయములను, వృత్తివిద్యలను తన దేశస్థుల కొసగింపదలచి, గాంధీమహాత్ముడు హిందూదేశములో పాశ్చాత్యనాగరికత వ్యాపింపకుండుటకు ప్రయత్నించుచున్నాడని చెప్పుటలో యదార్థమున్నది. నాకు జూడ, మహాత్ముడిట్లొనర్పుటయే ఆయన అసాధారణ మేధావియగు మతప్రవర్తగ నెన్నుటకు ప్రబల నిదర్శన మగుచున్నది."

ఇందువలన కాంగ్రెసు గోష్ఠీకులకు రాట్నము ప్రతి దినము వడుకుట నిర్బంధింపబడిన దేలకో విశదముకాగలదు. అంతేకాకుండ, విధిగా నిత్యమాపని జేయుచుండిన మనో

---

† "Charaka Spins the way to 'Swaraj'"

* "There is truth, however, in the statement that Gandhi is fighting the machine of western civilization in India, and seeking to restore the native and, therefore, primitive culture of his people. It is just this, which marks, to my mind, the culminating evidence of his genius as a spiritual leader."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

నిబ్బరము, పట్టుదల, కార్యోత్సాహము—తద్వారాక్రమ శిక్షణ విధానము—కలుగగలదు. ప్రతివాడును ఖద్దరునే ధరించుగాక!

అహింసాత్మక సత్యాగ్రహ సిద్ధాంతమునందు చరఖాకును, చేతిపరిశ్రమలకును ప్రధానస్థానము కలదని మహాత్ము డెన్ని పర్యాయములో బహిరంగపరచినాడు. ప్రతిదినము ఓపికతో ౪,౫ గంటలు కూర్చొని రాట్నముమీద నూలు తీయుటకే నిబ్బరము చాలని రాజకీయవేత్తలు, అనేక కష్టములకోర్చిననేగాని రానట్టి దాస్యవిముక్తికొరకెట్లు పట్టుదలతో పోరాడుదురో తెలియదు. తెనుగులో మొరటు సామెతకలదు. "ఉట్టికెక్క లేనమ్మ స్వర్గానికెక్కగలదా?" మహాత్ముడాచరణలో పెట్టదగిన కార్యక్రమమింతవర కేదియు తెలుపలేదనియు, ఎంతవరకు ఆచరణయోగ్యము కానట్టి విషయములను బోధించుననియు విమర్శనలు వెలువడు చున్నవి. ఇది శుద్ధ అన్యాయము. అవినీతికూడను. ఆయన జాతీయమహాసభయందు ప్రవేశించి, అధ్యక్ష్యమును వహించి నప్పటినుండి నేటివరకు జరిగిన సంగతులనొక్కసారి జ్ఞప్తికి దెచ్చుకొని ఆలోచించిన పైవిమర్శనలెంత నిరాధారములుగా నున్నవో గోచరింపగలవు. ఆయనను విమర్శించు బుద్ధిమంతు లెవరైన ఒకకార్యక్రమమును సూచించిరా? అది ఆచరణ యోగ్యమున్నదా? లేదు. క్లిష్టపరిస్థితులందు నాయకత్వ మును వహించుటకు సమర్థులుగానివా రితరులాకార్యభార మును నిర్వహించునప్పుడు మెదలకుండ నుండవలెను. ప్రజా హృదయమునెరిగి, వారి యనురాగమును సంపాదించి,

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

స్వార్థత్యాగులై పనిజేయు నాయకులను సక్రమమార్గమున దేశమును నడుపుటలేదని విమర్శించుటవలన వారియసమర్థత బహిరంగమగును. అంతేకాని నిజమైన నాయకుని కేమాత్రము అగౌరవము కలుగదు. ప్రజల కాయనయందుగల విశ్వాసానురాగములకు హాని వాటిల్లదు. ఆయుధబలమున దేశమును సంరక్షించుకొనువారికెట్లు కర్మాగారములతో బనియున్నదో, అట్లే అహింసాపద్ధతులపైన విముక్తిని సాధింప బ్రయత్నించు మనకు చేతిపరిశ్రమలతో అవసరమున్నదని మహాత్ముడు స్పష్టపరచినాడు.

* "శస్త్రసహాయమున రక్షింపబడు దేశమునకు ముఖ్యావసరమైన పరిశ్రమలువలెనే, అహింసాపద్ధతులమీద నాధారపడియున్న దేశమునందు చరఖా, చేతిపరిశ్రమలకును ప్రత్యేకస్థానమొసగవలెను."

ఈవిషయము ధనవంతులగు మిల్లు యజమానులకు పడకకుర్చీ నాయకులకు (easy chair leaders) హేళనగా దోచవచ్చును. కాని అన్నాతురులైన కోట్లమంది బీదప్రజలకీ రెండును (చరఖా, చేతిపరిశ్రమలు) ముఖ్యావసరము. వారిని మంచి స్థితిలోనికి దీసికొనిరావలెననిన, వీటిని పునరుద్ధరింపవలెను. ఖద్దరును ధరించినచో, దానివలన ఖర్చగు డబ్బుతో, నూలువడకువారికి, మగ్గములమీద

---

* "The Charaka and handicrafts occupy a special place in a non-violent society, as centralised activities do in modern society constructed on militarism."

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

బట్టలు నేయువారికి తినుటకన్న మేని దొరుకగలదు. తెలివి తేటలున్నంతనే స్నేహితులను కొందఱిని పోగుచేసుకొని, ఒక పార్టీని స్థాపించి, ప్రజల బాగోగులను విచారించి, సర్వ త్యాగమొనర్చియైన వారిని మంచిస్థితిలోనికి దేవలెనని ప్రయత్నించు దేశనాయకులను పడక కుర్చీలలో పరుండి విలాసార్థముగ పనిలేక విమర్శించినవారితో సామాన్యప్రజల కేమిలాభము కలుగును? ఉపన్యాసకులు, విమర్శకులు-కార్యశూన్యులు, విద్యావంతులు—దేశరక్షణకు బూనుకొనిన లాభమేమి? ఏది బలముగలది? గోడా, నాతలా? అని ఢీకొనిన నెంత ఫలితమో అంతే యిదికూడా.

మొదటి భాగము సంపూర్ణము

కొండా శంకరయ్యగారి ప్రిమియర్ ముద్రాక్షరశాల, సికింద్రాబాద్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

సోదర గ్రంథమాలలు

(ఇక మీదట మా ప్రతి ప్రచురణముపై సోదర గ్రంథమాలల గ్రంథములను విమర్శనలు చేయుటకు నిశ్చయించినాము. కాబట్టి ఆయా గ్రంథమాలల వ్యవస్థాపకులు తమ ప్రచురణముల ఒక ప్రతి పంపగలందులకు ప్రార్థన—ప్రకాశకుడు)

అణా గ్రంథమాల; (౨౬౫౧ తూరుపుబజారు, హైదరాబాద్-ద.)

(మాకు, ౧ హైదరాబాదు రాజ్యాంగసంస్కరణలు, ౨. రైతు, ౩. ఆంధ్రవీరులు, ౪. అణాకథలు, ౫. స్వామి దయానంద సరస్వతి. ౬. హిందూ రాష్ట్రపతి వినాయక దామోదర సావర్కర్-ఈ ఆరు ప్రచురణములు చేరినవి.)

హైదరాబాదు రాజ్యాంగ సంస్కరణములు ప్రి. ౧.

వెల ఒక అణా (కల్దారు)

౧౩౪౮ా ఫసలి ౧౨వ షహరేవరునాడు మ. ఘ. వ. నిజాంప్రభువుగారిచే ప్రసాదింపబడిన రాజ్యాంగసంస్కరణముల సారాంశమును ఈ గ్రంథమాల ప్రకాశకులలో నొకరును, మా మిత్రులును శ్రీ నెల్దుర్తి మాణిక్యరావుగారు అనువాదరూపమున సంగ్రహించి,ముఖ్యము విషయములు తప్పిపోకుండునటులను, పాఠకులకు విసుగు కలుగకుండునటులను అతిసమర్థతతో క్లుప్తపరచి పాఠకుల కందజేసినారు. పూజనీయులగు శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు సంస్కరణములలోని భావములను తేటగా తేల్చి చూపినారు. మచ్చునకు, "మన రాష్ట్రపు రాజ్యాంగ విధానమును గూర్చి రెండు సూత్రములు స్పష్టీకరింపబడియున్నవి. ౧."......రాష్ట్రము యొక్క అత్యున్నతమగు సర్వాధికారము ప్రజాసముదాయముది. రాజు అట్టి ప్రజాసముదాయము యొక్క ప్రతినిధిగా పరిపాలనాధికారము వహించి యున్నాడు." ౨. "రాజ్యము ప్రజాసముదాయముయొక్క గొప్ప విలువ గలదియు, భాగించ వీలులేనిదియు అగు సొత్తు.........భావ మేమనగా ఈ రాష్ట్రములోని ఒక మతమువారుగాని, ఒక శాఖవారుగాని, "ఈ రాజ్యముయొక్క పాలకులము మేముగాని తదితరులు కారు." అని తలచుటకు గాని, ప్రకటించుటకు గాని వీలులేదు."అను వారి వాక్యములు.

పై ఉత్తమ గ్రంథములు ప్రజాసేవకులెల్లరు విధిగా పఠించి, జీర్ణించుకొని ఫలితము పొందవలెనని కోరుచున్నాము. వ. ఆ.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

వెలువడనున్న గ్రంథములు.

సంస్థానప్రజల స్వాతంత్ర్య సమరము

దేశీయ సంస్థానములు-ఫెడరేషను

నిత్యజీవనమందు విజ్ఞాన శాస్త్రము

గాంధివాదము-సామ్యవాదము

హైదరాబాదు రాజకీయములు

(రెండుభాగములు)

హైద్రాబాదు విద్యావిధానము

భారతజాతీయోద్యమ చరిత్ర

బాధ్యతాయుత ప్రభుత్వము

రాయలనాటి రాజ్యాంగము

భారతదేశ రాజకీయములు

దేశీయ సంస్థానములచరిత్ర

సంస్థానముల భవిష్యత్తు

ప్రజాజీవనసమస్యలు

అహింసాప్రభావము

గ్రామజనదర్పణము

నేటిమనగ్రామాలు

ఆజాద్ సందేశము

రైతు-రాజు

పాకిస్తాన్

SADGURU VISHWA... A SIMHASAN JNANAMAN... LIBRARY Jangamwadi Math, Varanasi Acc. No. 8187

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative

వెలువడిన ప్రచురణములు

	౧. హైందవ ధర్మవీరులు	[illegible]
*	౨. ప్రాథమిక సత్యములు	౦-౪-౦
	౩. కమాల్ పాషా జీవితము (౧ వ భాగము)	౧-౬-౦
	౪. కమాల్ పాషా జీవితము (౨ వ భాగము)	౧-౬-౦
	౫. ప్రజలు-ప్రభుత్వము	౦-౬-౦
	౬. ఔంధు సంస్థానము	౦-౫-౦
	౭. కాంగ్రెసు-సంస్థానములు	౦-౬-౦
	౮. సంస్థాన సమస్యలు	౦-౬-౦
	౯-౧౦ గాంధీమహాత్ముడు (రెండుభాగములు)	౦-౧౨-౦

అనుబంథ ప్రచురణములు.

*	౧. రైతు-భూమి-ఋణము	౦-౧౦-౦
*	౨. సంస్థాన ప్రజలసమస్యలు	౦-౨-౦

* ప్రతులు లేవు.

† సభ్యులకు ప్రతి ప్రచురణము నాలుగు అణాలు.

ప్రిమియర్ ముద్రాక్షరశాల, సికింద్రాబాద్.

CC-0. Jangamwadi Math Collection, Varanasi. An eGangotri Initiative